సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

సోమవారం
హైదరాబాద్
31.03.2025

సంపుటి : 15 సంచిక: 202
పేజీలు: 8 వెల: రూ.5

@ChattamTV



## డేంజరస్ ఓపెనర్ డకౌట్.. 3 ఓవర్లలో ఒక్క బౌండరీ రాలే..!

ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ తొలి వికెట్ కోల్పోయింది. డేంజరస్ ఓపెనర్ రచిన్ రవీంద్ర(0)ను జోఫ్రా ఆర్చర్ డకౌట్ చేశాడు. తెలివిగా ఆఫ్ స్టంప్ అవతల బంతులు వేసి.. ఫామ్‌లో ఉన్న అతడి వికెట్ సాధించాడు ఇంగ్లండ్ పేసర్. ఛేదనలో చెన్నై సూపర్ కింగ్స్ తొలి వికెట్ కోల్పోయింది. డేంజరస్ ఓపెనర్ రచిన్ రవీంద్ర(0)ను జోఫ్రా ఆర్చర్ డకౌట్ చేశాడు. తెలివిగా ఆఫ్ స్టంప్ అవతల బంతులు వేసి.. ఫామ్‌లో ఉన్న అతడి వికెట్ సాధించాడు ఇంగ్లండ్ పేసర్. కీపర్ జురెల్ అద్భుతంగా క్యాచ్ అందుకోవడంతో ఆర్చర్ గాల్లోకి ఎగిరి సంబురాలు చేసుకున్నాడు. తుషార్ దేశ్‌పాండ్ సైతం కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో 3 ఓవర్లలో ఒక్క బౌండరీ రాలేదు. ప్రస్తుతం రుతురాజ్ గైక్వాడ్(7) రాహుల్ త్రిపాఠి(1) లు క్రీజులో ఉన్నారు. 3 ఓవర్లకు చెన్నై స్కోర్.. 8-1

# కాంగ్రెస్ నేతలకు కరప్షన్ వైరస్ సోకింది

- ఏ శాఖలో చూసినా అవినీతి తాండవిస్తుంది
- కాంట్రాక్టుల దగ్గర నుండి పెండింగ్ బిల్లుల వరకు కమీషన్లు ఇవ్వనిదే పనిచేయడం లేదు
- బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో పింక్ వైరస్ సోకి తెలంగాణ ప్రజలు నష్టపోయారు
- బీజేపీ చేసిన పోరాటాల వల్ల పింక్ వైరస్ పీడ విరిగింది
- కాంగ్రెస్ బారి నుంచి ప్రజలను కాపాడుకుంటాం
- పోరాటాలనే వ్యాక్సిన్ తో కాంగ్రెస్ అవినీతిపై యుద్ధం చేయబోతున్నం
- ఫోన్ ట్యాపింగ్ కేసును నీరు గార్చారు
- వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు పార్లమెంట్ లో ఆమోదం పొందడం ఖాయం
- కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి
- కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన కామెంట్స్



**చట్టం , కరీంనగర్:** కాంగ్రెస్ పార్టీ నేతలకు కరప్షన్ అనే వైరస్ సోకిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఆరోపించారు. ఆదివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆయన నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఏ శాఖలో చూసినా అవినీతి తాండవిస్తున్నదని, కాంగ్రెస్ నాయకులందరూ కరప్షన్ కు అలవాటు పడిపోయారన్నారు. ఈ ఏడాది దొంగతనాలు ఎక్కువవుతాయని, ప్రజాప్రతినిధులు, అధికారులు విచ్చలవిడిగా అవినీతికి పాల్పడతారని, కొత్త వ్యాధి ప్రబలుతుందని కూడా జ్యోతిష్య పండితులు చెబుతున్నారన్నారు. కాంగ్రెస్ పాలనను గమనిస్తే జ్యోతిష్య పండితులు చెప్పేది నిజమే అనిపిస్తుందన్నారు. కాంట్రాక్టుల దగ్గర నుండి పెండింగ్ బిల్లుల వరకు ప్రతి దాంట్లోనూ కమీషన్లు ఇవ్వనిదే పనిచేయడం లేదన్నారు. కాంగ్రెస్ కరప్షన్ వైరస్ మూలంగా అన్ని వర్గాల ప్రజలు బాధలు పడుతున్నారన్నారు. బీఆర్ఎస్ 10 ఏళ్ల పాలనలో పింక్ వైరస్ సోకి తెలంగాణ ప్రజలు నష్టపోయారని, బీజేపీ చేసిన పోరాటాలవల్ల పింక్ వైరస్ పీడ విరిగిందన్నారు. కాంగ్రెస్ బారినుండి బీజేపీ ప్రజలను కాపాడుకుంటామన్నారు. పోరాటాలనే వ్యాక్సిన్ గా కాంగ్రెస్ అవినీతిపై యుద్ధం చేయబోతున్నామన్నారు.

**ఫోన్ ట్యాపింగ్ కేసు..**


ఫోన్ ట్యాపింగ్ కేసును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా నీరు వాడుతుందన్నారు. శ్రవణ్ రావు తో సహా అందరికీ బెయిల్ వచ్చేలా చేసి కాంగ్రెస్సే సహకరిస్తోందని, గత ఎన్నికలకు ముందు కేసీఆర్ కుటుంబాన్ని జైల్లో వేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి యూ టర్న్ తీసుకున్నారన్నారు. కేసీఆర్ కుటుంబాన్ని కాంగ్రెస్ కాపాడుతోందని, అందుకే ఏడాదిన్నరైనా అరెస్ట్ కాదు కదా కనీసం నోటీసులిచ్చి విచారణ కూడా చేయడం లేదన్నారు. ప్రజలను దారి మళ్లించడానికి డీలిమిటేషన్ పేరుతో డ్రామాలాడుతున్నాయన్నారు.

**కాంగ్రెస్, బీఆర్ఎస్, మజ్లిస్ కుమ్మక్కయ్యాయి**

జీహెచ్ఎంసీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంటూ మజ్లిస్ ను గెలిపించేందుకు సిద్ధమైనాయన్నారు. మరి కొద్దిరోజుల్లో ఆ 3 పార్టీల అసలు రంగు బయటపడబోతోందని, బీఆర్ఎస్ కు అత్యధిక మంది కార్పొరేటర్లున్నా ఎందుకు పోటీ చేయడం లేదన్నారు. జీహెచ్ఎంసీలో బీజేపీకి సరిపడా బలం లేకపోయినా లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయబోతున్నామన్నారు. మజ్లిస్ ను గెలిపించేందకు కాంగ్రెస్ పోటీకి దూరంగా ఉండాలనుకుంటోందన్నారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుపై అందరి అభిప్రాయాలను తీసుకున్నామని, అతి త్వరలోనే వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును పార్లమెంట్ లో ఆమోదం పొందడం ఖాయమన్నారు.

# దేశ సంస్కృతికి ఆర్ఎస్ఎస్ మహావృక్షం

- సేవకు ఆ సంస్థ పర్యాయపదం
- రాజ్యాంగానికి 75 ఏళ్లు..ఆర్ఎస్ఎస్‌కు 100ఏళ్లు
- ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయానికి వెళ్లిన మోదీ
- అంబేద్కర్ దీక్షభూమిని సందర్శించిన ప్రధాని



**చట్టం, నాగ్‌పూర్:** రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను దేశ అజరామర సంస్కృతికి మహావృక్షంగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. 11 ఏళ్ల క్రితం ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం తొలిసారి ఆయన నాగ్‌పుర్‌లోని ఆరెస్సెస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. తొలుత డా.హెడ్గేవార్ స్మృతి మందిరానికి వెళ్లిన ప్రధాని.. సంస్థ వ్యవస్థాపకుడు కేబీ హెడ్గేవార్, రెండో సర్‌సంఘ్‌చాలక్ ఎంఎస్ గోల్వాల్కర్‌లకు నివాళులు అర్పించారు. అనంతరం 1956లో డా.బీఆర్ అంబేద్కర్ బౌద్ధమతాన్ని స్వీకరించిన దీక్షభూమిని సందర్శించారు. అదేవిధంగా మాధవ్ నేత్రాలయ ప్రీమియం సెంటర్‌కు శంకుస్థాపన చేశారు. భారత సంస్కృతి, ఆధునికీకరణకు ఆర్ఎస్ఎస్ మర్రిచెట్టులాంటిదని మోడీ అన్నారు. ఈ సంస్థ సేవకు పర్యాయపదమని చెప్పారు. "సంఘ్ కార్యకర్తలు వివిధ రంగాల్లో నిస్వార్థంగా పనిచేస్తున్నారు. గత వందేళ్లలో ఆరెస్సెస్ చేసిన తపస్సుతో దేశం 'వికసిత్ భారత్' దిశగా సాగుతుంది. రాజ్యాంగానికి 75 ఏళ్ల వేడుక వేళ.. ఆర్ఎస్ఎస్ వందేళ్లు పూర్తి చేసుకుంటోంది" అని మోదీ అన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ దీక్షభూమిని సామాజిక న్యాయం, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించే చిహ్నంగా మోడీ పేర్కొన్నారు. రాజ్యాంగ నిర్మాత కలలుగన్న దేశాన్ని సాకారం చేసేందుకు మరింత కష్టపడి పనిచేయాలనే ప్రభుత్వ నిబద్ధతను చాటిచెప్పారు. అభివృద్ధి చెందిన సంఘటిత భారత్‌ను నిర్మించడమే.. అంబేద్కర్‌కు నిజమైన నివాళి అని తెలిపారు. కాగా మోదీ చివరిసారిగా 2017లో దీక్షభూమిని సందర్శించారు. అదేవిధంగా అటల్ బిహారీ వాజ్‌పేయి తర్వాత ఆర్ఎస్ఎస్ ప్రధాన కార్యాలయాన్ని సందర్శించిన రెండో ప్రధానిగా నిలిచారు.

**ఐక్యతా స్ఫూర్తి..**

అంతకుముందు మన్ కీ బాత్‌లో మాట్లాడిన మోడీ..ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. "భారత్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని వివిధ ప్రాంతాల నుంచి ఆయా భాషల్లో నాకు శుభాకాంక్షలు అందాయి. బిహార్, బెంగాల్, తమిళనాడు, గుజరాత్ ఇలా ఎన్నో ప్రాంతాల నుంచి లేఖలు వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉగాది.. మహారాష్ట్రలో గుడి పద్వా పేరుతో నూతన సంవత్సరానికి ప్రజలు ఆహ్వానం పలికారు. మరి కొన్ని రోజుల్లో అస్సాంలో రొంగాలి బిహు, బెంగాల్‌లో పొయిలా బోయిషాఖ్, కాశ్మీర్‌లో నవ్రేహ్ వేడుకలు చేసుకుంటారు. మన దేశం భిన్నత్వంతో కూడుకుంది. మనమంతా కలిసికట్టుగా ముందుకు వెళ్లే మార్గంలో ఐక్యతా స్ఫూర్తిని బలోపేతం చేస్తూనే ఉండాలి" అని మోదీ ఆకాంక్షించారు.



## పాండ్యాకు జరిమానా

- స్లో ఓవర్ రేట్‌తో రూ.12లక్షల ఫైన్
- 18వ సీజన్‌లో తొలి కెప్టెన్‌గా నిలిచి హార్దిక్

**చట్టం , స్పోర్ట్స్ :** ఐపీఎల్ 2025 సీజన్‌లో ముంబై ఇండియన్స్‌కు ఏదీ కలిసిరావడం లేదు. ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిచిన ముంబైగత ఎడిషన్‌లో లీగ్ స్టేజ్‌కే పరిమితమైంది. ఇప్పుడు కూడా అదే బాటలో పయనిస్తున్నట్లు కనిపిస్తోంది. 18వ సీజన్‌లో వరుసగా రెండు పరాజయాలను ఎదుర్కొంది. మొదటి మ్యాచ్‌కు దూరమైన హార్దిక్ పాండ్య గుజరాత్‌తో పోరుకు నాయకత్వం వహించాడు. గత సీజన్‌లో స్లో ఓవర్ రేట్ కారణంగా ఒక మ్యాచ్ నిషేధం ఎదుర్కోవాల్సి వచ్చింది. దాంతో సీఎస్కేతో పాండ్య బరిలోకి దిగలేదు. ఇప్పుడు గుజరాత్‌తో మ్యాచ్‌లోనూ పాండ్యపై జరిమానా పడింది. మళ్లీ స్లో ఓవర్ రేట్ కారణంగా పాండ్యకు రూ. 12 లక్షలు ఫైన్ విధిస్తూ ఐపీఎల్ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఎడిషన్‌లో ఇలాంటి జరిమానా ఎదుర్కొన్న తొలి కెప్టెన్‌గా పాండ్య నిలిచాడు. "ఈ సీజన్‌లో ముంబై ఇండియన్స్ తొలి తప్పిదం కాబట్టి ఐపీఎల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఆర్టికల్ 2.2 ప్రకారం స్లో ఓవర్ రేట్ కారణంగా పాండ్యకు రూ. 12 లక్షల జరిమానా విధించాం" అని ఐపీఎల్ అడ్వైజరీ కమిటీ తెలిపింది. కొత్త ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. స్లో ఓవర్ రేట్‌కు పాల్పడినప్పటికీ ఆ జట్టు సారథిపై వేటు పడదు. అతడికి జరిమానా విధించడంతోపాటు డిమెరిట్, సస్పెన్షన్ పాయింట్లను కేటాయిస్తారు. ఇవి 36 నెలలపాటు కొనసాగుతాయి.

## రేపే మంత్రివర్గ విస్తరణ

- గవర్నర్ ను కలిసిన సీఎం రేవంత్
- మంత్రివర్గ విస్తరణపై గంటపాటు చర్చ
- సమయం ఇవ్వాలని కోరిన ముఖ్యమంత్రి

**చట్టం , హైదరాబాద్:** రాజ్ భవన్‌లో గవర్నర్‌జిష్ణుదేవ్ వర్మను సీఎం రేవంత్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. శాలువతో సన్మానించి, జ్ఞాపికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రేవంత్ రెడ్డితో పాటు మంత్రి కొండా సురేఖ, ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాజ్యసభ సభ్యుడు అనిల్ కుమార్ యాదవ్ లు పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి గవర్నర్‌ను కలిసిన సందర్భంగా ప్రధానంగా మంత్రివర్గ విస్తరణపైనే చర్చ కొనసాగినట్లుగా ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఈ నెల 3వ తేదీన మంత్రివర్గ విస్తరణ, మంత్రుల ప్రమాణ స్వీకారం, వారికి శాఖల కేటాయింపులు కూడా ఉండే అవకాశం ఉంటుందని సమాచారం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ఓసీ వర్గాలకు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉంది. ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డితో కలిసి 12 మంది మంత్రులు ఉన్నారు. మరో ఆరుగురికి కేబినెట్‌లో చోటు దక్కే అవకాశం ఉంది. అయితే ప్రస్తుతం మంత్రివర్గ విస్తరణలో మరో నలుగురికి మాత్రమే చోటు కల్పించే అవకాశాలు కనిపిస్తున్నాయి. మరో ఇద్దరికి కొద్దికాలం తర్వాతనే అవకాశం లభించనున్నట్లుగా ప్రచారం జరుగుతోంది. గవర్నర్ భేటీ సుమారు గంటన్నర పాటు కొనసాగింది.



## నా రాజకీయ జీవితమే ఈ సినిమా




- జగ్గారెడ్డి మూవీ టీజర్ విడుదల

**చట్టం , హైదరాబాద్:** తెలంగాణ పీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షుడు జగ్గారెడ్డి నటిస్తున్న సినిమా.. పాన్ ఇండియా లెవల్లో నిర్మిస్తున్నారు. ఇటీవల ఈ సినిమాకు సంబంధించి పోస్టర్ విడుదల కాగా.. దీనికి భారీ స్పందన వచ్చింది. 'జగ్గారెడ్డిఏ వార్ ఆఫ్ లవ్' సినిమాలో ఆయన నటిస్తున్నారు. ఉగాది పండుగ సందర్భంగా సినిమా ఆఫీస్‌ను జగ్గారెడ్డి నంది నగర్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా మూవీ టీజర్ కూడా రిలీజ్ చేశారు. ఈ టీజర్ 50 సెకంన్ల పాటు ఉంది. ఈ టీజర్‌లో పవర్‌ఫుల్ డైలాగ్ ఒకటి ఎంతగానో ఆకర్షిస్తోంది. "దెబ్బలు పడే కొద్ది శిల్పంలా మారడానికి రాయి కాదు.. తగిలే ప్రతి దెబ్బని ఆయుధంగా మార్చుకునే జగ్గారెడ్డి.. సంగారెడ్డి జగ్గారెడ్డి.. అంటూ టీజర్‌లో డైలాగ్ వినిపిస్తుంది. దీనిపై టీజర్ అదిరిపోయిందని.. జగ్గరెడ్డి డైలాగ్ ఇంకా అదిరిందంటూ.. నెటిజన్లు కామెంట్స్ చేస్తున్నారు. ఇక ఈ సినిమాకు నిర్మాత జయలక్ష్మి రెడ్డి కాగా.. రైటర్, డైరెక్టర్‌గా రామానుజం పని చేస్తున్నారు. జగ్గారెడ్డి జీవితంలోని పలు అంశాలను కథగా తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు పూర్తి చేసి సినిమాను విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

## గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితా విడుదల




**చట్టం, హైదరాబాద్:** ఉగాది పండుగ సందర్భంగా తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీజీపీఎస్సీ) గ్రూప్1 జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాను అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. గత సంవత్సరం అక్టోబర్‌లో గ్రూప్1 పరీక్షలను నిర్వహించిన టీజీపీఎస్సీ, ఈ సంవత్సరం మార్చి 10న తాత్కాలిక మార్కులను వెల్లడించింది. ఇప్పుడు తాజాగా జనరల్ ర్యాంకింగ్ జాబితాను విడుదల చేసి, అందరికీ అందుబాటులోకి తెచ్చింది. టాప్ టెన్‌లో ఆరుగురు మహిళలు ఉండగా, నలుగురు పురుష అభ్యర్థులు ఉన్నారు. 900 మార్కులకుగాను 550 మార్కులతో జనరల్ కేటగిరీకి చెందిన మహిళా అభ్యర్థి టాపర్‌గా నిలిచారు. టాప్ 10లో బీసీలు ముగ్గురు మాత్రమే ఉండగా, మిగిలినివారంతా ఓసీ అభ్యర్థులే కావడం విశేషం. కాగా, రీకౌంటింగ్ పెట్టుకున్న వారికి ఒక్క మార్కు కూడా పెరగలేదు. దీంతో రీకౌంటింగ్ కేవలం నిరుద్యోగుల డబ్బులు దోచుకోవడానికేనని నిరుద్యోగులు ఆరోపిస్తున్నారు.

## దేవాదుల టన్నెల్ లీకేజ్



**చట్టం ,హనుమకొండ:** ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద ఆదివారం టన్నెల్ లీకేజీ అయింది. దీంతో భారీగా నీరు వృథాగా పోయింది. లీకైన నీరు పంటలను ముంచెత్తింది. 3 రోజుల క్రితమే దేవాదుల పంప్‌హౌస్‌లోని మోటార్‌ను ప్రారంభించారు. అంతలోనే టన్నెల్ లీకైంది. టన్నెల్ లీకేజీ కాగానే సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి మోటార్లను ఆఫ్ చేశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది. మోటార్లను ఆఫ్ చేయకుండా అలానే ఉంటే టెండర్ మొత్తం కూలిపోయేది. టన్నెల్‌లో నీరు భారీగా లీకవడంతో దానిపై ఉన్న భూమి, బండ పగుళ్లు ఇచ్చింది. పంటలకు నీళ్లివ్వాలనే ఉద్దేశంతో మూడు రోజుల క్రితమే దేవాదుల పంప్ హౌస్ మోటార్‌ను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. అయితే, తాజాగా లోపం బయటపడింది. టన్నెల్ లీకేజీ కలకలం రేగింది. దేవాదుల పంప్ హౌస్ నుంచి ధర్మసాగర్ రిజర్వాయర్‌కు నీళ్లు అందుతున్నాయి. కానీ ధర్మసాగర్ రిజర్వాయర్ వద్ద టన్నెల్ లీకేజీ బయటపడింది. దీంతో నీళ్లు భారీగా పోయాయి. పంట పొలాల్లోకి నీళ్లు చేరడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది.. టన్నెల్ మోటార్లను ఆఫ్ చేశారు. దీంతో భారీ ప్రమాదం తప్పింది. సిబ్బంది ఏ మాత్రం అశ్రద్ధ చేసినా టన్నెల్ మొత్తం కూలిపోయి ఉండేదని అధికారులు తెలిపారు.

## ఈ ఏడాది కేసీఆర్కు అనుకూలం

- మే 15 తర్వాత సీఎం రేవంత్ రెడ్డికి పదవీగండం
- రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయం
- రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జాగ్రత్తగా ఉండాలి.. కొత్త పెట్టుబడులు పెట్టకూడదు
- తెలంగాణ భవన్‌లో ఘనంగా ఉగాది వేడుకలు
- హాజరైన బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**చట్టం, హైదరాబాద్:** ఈ ఏడాది రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయమని పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. కేసీఆర్‌కు ఈ ఏడాది సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు.'కుజుడు నీచ స్థానంలో ఉన్నాడు కాబట్టి ఈ ఏడాది రైతులను పట్టించుకునే స్థితి ఉండదు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నామమాత్రంగానే ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. కుజుడు వ్యయ స్థానంలో స్తంభింపడి ఉన్నాడో.. కొద్దిరోజుల తర్వాత పోలీసు వ్యవస్థకు అధికారాలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరి వరకు కూడా ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే అధికార దుర్వినయోగం అవుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జాగ్రత్తగా ఉండాలి.. కొత్త పెట్టుబడులు పెట్టకూడదు. సంవత్సరాంతంలో కొంత మెరుగుపడే అవకాశం ఉంటుంది.' అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షతం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేషలగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీది ధనుస్సు రాశి అని చెప్పారు. ఈ ఏడాది పార్టీపై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బృహస్పతి సప్తమి స్థితిలో ఉన్నాడు కాబట్టి.. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని స్పష్టం చేశారు.

**సీఎం రేవంత్?.**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి అని చెప్పారు. ఈ రాశికి ఆదాయం 14, వ్యయం 2 రాజపూజ్యం 6, అవమానం 6గా ఉంటుందని తెలిపారు. అయితే ఇన్ని రోజులు మంచి స్థితిలో ఉన్న బృహస్పతి మే 14 రోజున స్థాన చలనం చెందుతాడని చెప్పారు. అప్పటి నుంచి పదవీగండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

# వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్న కలెక్టర్ దంపతులు



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, దంపతులు ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు. ఆదివారం ఏడుపాయల వనదుర్గా మాత అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ దంపతులకు ఆలయ అర్చకులు, వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారి దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. జిల్లాలో ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.మన పండుగలు, ఆచారాలు సంప్రదాయాల వెనుక ఎంతో శాస్త్రీయత దాగి ఉంటుందని ఉగాది పండుగ ఇది వసంతకాలం రాకను కూడా ప్రభావితం చేస్తుందని ఆరోగ్యపరంగా చూస్తే వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే కొన్ని రకాల వ్యాధులకు విరుగుడు ఈ వేపపువ్వు వేసి చేసిన ఉగాది పచ్చడి. వసంత ఋతువు ప్రారంభంలో వచ్చే ఈ ఉగాది పండుగను ప్రధానంగా ప్రకృతి పండుగగా తెలుగు ప్రజలు భావిస్తారని తెలిపారు. అదనపు కలెక్టర్ నగేష్ కుటుంబ సమేతంగా ఏడుపాయల వనదుర్గ అమ్మవారిని దర్శించుకున్నారు అమ్మవారి దర్శనానంతరం తీర్థ ప్రసాదాల స్వీకరించి ఆలయ విశిష్టత గురించి నిర్వాహకులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మందిర్లో ఉగాది పండగ పంచాంగ శ్రవణం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని చింతకుంట గ్రామంలో ఉగాది పండగ పురస్కరించుకొని హనుమాన్ మందిర్ లో శుభాకాంక్షలు తెలియ చేసుకున్నారు అనంతరం హనుమాన్ మందిర్ లో గ్రామ పెద్దల సమక్షంలో పంచాంగ శ్రవణం పంతులు వివరించారు. ఈ కార్యక్రమంలో చింతకుంట మాజీ సర్పంచ్ కర్మంగళి విమల లింగయ్య, ఎడ్ల పోతిరెడ్డి, కొట్టాల సాయిలు, సుభాష్, ధర్మేందర్, అంబయ్యగారి భూమిరెడ్డి, కోర్వ సాయిలు, కుమ్మరి భూమయ్య, గుండ్ల పోశెట్టి గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## గుండ బ్రహ్మయ్య జాతరలో చల్లా..



**చట్టం / పరకాల :** వరంగల్ జిల్లా సంగెం మండలం గవిచెర్ల గ్రామంలో ఉగాది పర్వదినం సందర్భంగా జరిగే గుండ బ్రహ్మయ్య జాతరలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభ బండిని వారు ప్రారంభించి అనంతరం స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.జాతరకు విచ్చేసిన మాజీ ఎమ్మెల్యేకు గ్రామస్తులు,బిఆర్ఎస్ కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ...పరకాల నియోజకవర్గ ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు.అలాగే గ్రామంలో గుండ బ్రహ్మయ్య గుడి నిర్మాణానికి కృషిచేసిన, సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందు ఇచ్చిన మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగాసాయ గౌడ్



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని మోస్రా మండల చింతకుంట గ్రామంలో జమ మస్జీద్ ఆవరణలో ఉమ్మడి మండలాల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వంగ సాయ గౌడ్ తరపున ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు హాజరైన ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు అనంతరం ముస్లిం సోదరులు వంగ సాయ గౌడ్ ని షాల్వాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఈరాపురం గంగాధర్, ముస్లిం పెద్దలు అబ్దుల్ ఖాదర్, షేక్ మునవర్ చాచా, అబ్దుల్ గఫార్, షేక్ షబ్బీర్, ఎండి గౌస్, షేక్ ఖయ్యూం, షేక్ ఇర్ఫాన్, షేక్ షబ్బీర్, ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణ జనసేన పార్టీ, సనాతన ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో విశ్వావసు నామ నూతన సంవత్సరఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా జనసేన పార్టీ ఉమ్మడి కరీంనగర్ జిల్లా సీనియర్ నాయకులు వోడ్నాల రామారావు మాట్లాడుతూ ఈ విశ్వావసు నామ ఉగాది సంవత్సరం ప్రజలందరి జీవితాలలో ఆయురారోగ్యాలతో శుభాలను ఆనందాలను ఐశ్వర్యాలను నింపే వేడుక అవ్వాలని మనస్ఫూర్తిగా అందరికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జన సైనికులు సాయికృష్ణ, సురేష్, విజయ్, అభివన్, శశి, రంజిత్, ప్రశాంత్, మహేష్, సంజీవ్, అనిల్, సాగర్, వినోద్, సనాతన ధర్మ పరిరక్షణ సమితి సభ్యులు సంపత్, రామారావు, సురేష్,చారి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రేవూరి కి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**చట్టం /పరకాల :** పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి శ్రీ విశ్వవసు నామా సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసిన పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ , ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజి రెడ్డి , సమన్వయ కమిటీ సభ్యులు పసుల రమేష్, గోల్కొండ సదానందం, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్యామ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎండీ అలీ, మచ్చ సుమన్, మంద వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు



**చట్టం లింగంపేట్ :** రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఆదివారం రాత్రి హైకోర్టు సీనియర్ న్యాయవాది జలమండలి మాజీ సభ్యులు మమ్మద్ మోహిన్ అహ్మద్ ఖాద్రి తన ఫామ్ హౌస్ లో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు. రంజాన్ ఉపవాస దీక్షలో భాగంగా ఉపవాస దీక్షలో ఉన్నటువంటి మైనార్టీ సోదరులకు ప్రతి ఏటా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందులో భాగంగానే ఆదివారం రాత్రి ఖాదిరి ఫామ్ హౌస్ లో మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన మైనార్టీ సోదరులకు వివిధ రకాల పండ్లను అందుబాటులో ఉంచారు. ఉపవాస దీక్షలో ఉన్నటువంటి మైనార్టీ సోదరులకు ఉపవాస దీక్ష అనంతరం భోజనం చేసే కార్యక్రమాన్ని ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన పదిహేను వందల మందికిపైగా మైనార్టీ సోదరులు ఇఫ్తార్ విందులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా న్యాయవాది మాట్లాడుతూ పదిమందికి భోజనం పెట్టడం ఉపవాస దీక్షలో ఉన్న వారికి భోజనం ఏర్పాటు చేయడం దేవుడిచ్చిన వారమన్నారు. ప్రతి సంవత్సరం మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందులు ఇస్తున్నామన్నారు. డబ్బున్న వారు ఎవరు ముందుకు రారని సేవ చేసే గుణం ఉన్నవారే ముందుకు వస్తారని ఆయన ఈ సందర్భంగా అన్నారు. ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసినందుకు గాను మైనార్టీ సోదరులు ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇంత పెద్దగా ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు.

## ఇప్ప పువ్వు లడ్డూకు మోదీ ఫిదా

- మన్ కి బాత్లో ఉట్నూర్ ఇప్పపువ్వు లడ్డూల తయారీ ప్రస్తావన
- గిఫ్ట్ ఆఫ్ నేచర్ గా నిలుస్తున్నారని ఆదివాసీ మహిళలకు ప్రశంస



**చట్టం, ఆదిలాబాద్:** ఆదిలాబాద్ జిల్లా ఏజెన్సీ కేంద్రమైన ఉట్నూర్ లో తయారు చేస్తున్న ఇప్పపువ్వు లడ్డూల తయారీపై ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంశల వర్షం కురిపించారు. ఆదివారం 120వ ఎపిసోడ్ మన్ కీ బాత్ ప్రోగ్రాంలో ప్రధాని ప్రత్యేకంగా ఇప్ప పువ్వు లడ్డూ గురించి ప్రస్తావించారు. ఆదివాసీ మహిళలు ఇప్పపువ్వు లడ్డూల తయారీతో గిఫ్ట్ ఆఫ్ నేచర్ గా నిలుస్తున్నారని పేర్కొన్నారు. అధిక పోషకాలు కలిగిన ఈ లడ్డూ తయారీని ఆదివాసీ మహిళలు శ్రద్ధతో చేయడంతో పీఎం అభినందించారు. అదే విధంగా మధ్య ప్రదేశ్ లోని చెంగువాన జిల్లాలో ఇప్పపువ్వు బిస్కెట్ ల తయారీపై ప్రస్తావించారు. ఆదివాసీలు సంస్కృతీ, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు అద్దం పట్టేలా ఇప్పపువ్వు లడ్డూలు తయారు చేయడంపై అభినందించారు. అంతకుముందు విశ్వవసు నామ సంవత్సరం సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇప్ప పువ్వు లడ్డూపై పీఎం మోడీ ప్రశంసించడం వల్ల ఎంతో సంతోషంగా ఉందని ఆదివాసీ మహిళలు పేర్కొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు మరో శుభవార్త.. మంత్రి తుమ్మల కీలక ప్రకటన



**చట్టం, ఖమ్మం:** ఖమ్మం జిల్లాలో తొలి ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ స్థాపనకు అడుగులు పడ్డాయని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. ఆదివారం నాడు వేంసూర్ మండలం కల్లూరు గూడెంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీకి మంత్రి తుమ్మల శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, ఆయిల్ ఫెడ్ చైర్మన్ జంగా రాఘవ రెడ్డి పాల్గొన్నారు. ఆయిల్ పామ్ రైతులు భారీగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడారు. మంచి పనులు మొదలు పెట్టినపుడు ఆటంకాలు ఉంటాయని చెప్పారు. దశాబ్దాల వేంసూరు సాగు నీటి కలను సాకారం చేసేలా ఎన్టీఆర్ కాలువ పూర్తి చేశామని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సాగర్ ఆయకట్టు స్థిరీకరణ కోసం రాజీవ్ కెనాల్ ప్రతిపాదన చేయగానే సీఎం రేవంత్‌రెడ్డిని అడగ్గానే ఆమోదం తెలిపారని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. కొందరు అడ్డుపడ్డా సీఎం రేవంత్ పెద్ద మనస్సుతో నిధులు మంజూరు చేశారని తెలిపారు. భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులతో తన జీవితం ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధికి, ప్రజా సేవ కోసమేనని ఉద్ఘాటించారు. గత కేసీఆర్ ప్రభుత్వం అప్పులతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దయనీయంగా ఉందని అన్నారు. రైతు రుణమాఫీ రైతు భరోసాతో సీఎం రేవంత్ చరిత్రలో నిలిచారని అన్నారు. తెలంగాణ పచ్చగా మారాలంటే ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చెప్పారు. తెలంగాణ రైతాంగం తలరాత ఆయిల్ పామ్ సాగుతో మారబోతోందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. రాబోయే పదేళ్లలో ఇరవై లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుతో గ్రీన్ తెలంగాణగా మారనుందని చెప్పారు. ప్రకృతి వైపరీత్యాలు చీడ పీడలు లేకుండా తక్కువ ఖర్చుతో దీర్ఘ కాలిక లాభాలు తెచ్చే పంట ఆయిల్ పామ్ అని వివరించారు. ఆయిల్ పామ్ సాగులో సత్తుపల్లి తెలంగాణకే ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ప్రైవేట్ కంపెనీలను నమ్మి రైతులు నట్టేట మునగొద్దని సూచించారు. ఆయిల్ ఫెడ్ ఉంటేనే పామాయిల్ సాగు రైతులకు భరోసా ఉంటుందని చెప్పారు. త్వరలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రిని కలిసి ఆయిల్ పామ్ సాగుకు మినిమం గ్యారంటీ ప్రైస్ ఉండేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తామని అన్నారు. ఆయిల్ పామ్ సాగు రైతు కుటుంబాలు సంతోషంగా ఉన్నారని తెలిపారు. సత్తుపల్లి నియోజక వర్గంలో గోదావరి జలాలతో పాటు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీతో ప్రగతి బాటలు పయనిస్తోందని అన్నారు. ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణానికి భూములు ఇచ్చిన రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు.

## కరప్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్ బీజేపీ.. మంత్రి సీతక్క షాకింగ్ కామెంట్స్



**చట్టం, సూర్యాపేట:** తెలంగాణలో కేంద్ర ప్రభుత్వమే సన్నబియ్యం పంపిణీ చేస్తుందని.. 56 లక్షల రేషన్ కార్డులకు కేంద్రమే సన్నబియ్యం ఇస్తోందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కేంద్రం సన్న బియ్యమిస్తే.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటో ఎందుకు పెట్టడం లేదని రేవంత్ ప్రభుత్వాన్ని బండి సంజయ్ ప్రశ్నించారు. ఈ విషయంపై మంత్రి సీతక్క స్పందించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన పన్నెండేళ్లలో సన్నబియ్యం ఇవ్వాలనే ఆలోచన ఎందుకు రాలేదో కేంద్రమంత్రి బండి సంజయ్ చెప్పాలని మంత్రి సీతక్క ప్రశ్నించారు. ఇవాళ (ఆదివారం) సూర్యాపేటలోని పర్యాటక శాఖ కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి నివాసంలో మంత్రి సీతక్క మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్‌పై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఫొటో పెట్టాలని బండి సంజయ్ అన్నారని.. కానీ బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో సన్నబియ్యం ఎందుకు ఇవ్వడం లేదో సమాధానం చెప్పాలని మంత్రి సీతక్క నిలదీశారు. కరప్షన్‌కు బ్రాండ్ అంబాసిడర్ బీజేపీ ప్రభుత్వమేనని, అంబానీలకు పేదల సంపదను ప్రధాని దోచిపెట్టారని ఆరోపించారు. ఇందులో బీజేపీ నాయకులు వాటాలు తీసుకుంటున్నారని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వానికి తెలంగాణ రాష్ట్రం నుంచి పన్నుల రూపంలో ఒక రూపాయి పంపిస్తే రూ.48 పైసలే తిరిగి వస్తున్నాయని చెప్పారు. మరి కేంద్ర ప్రభుత్వ పథకాలకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఫొటోలు పెడతారా అని మంత్రి సీతక్క ప్రశ్నించారు.సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ చేసిన వ్యాఖ్యలను నాగర్ కర్నూల్ ఎంపీ మల్లు రవి తీవ్రంగా ఖండించారు. సీఎం రేవంత్ రెడ్డిది రాక్షస పాలన, రాబందుల పరిపాలన అంటారా అని ధ్వజమెత్తారు. ఆయన జైల్లో ఉండాల్సిన వ్యక్తని ప్రవీణ్ కుమార్ ఎలా అంటున్నారని ప్రశ్నించారు. ప్రవీణ్ కుమార్ బీఆర్ఎస్ పార్టీలో ఉన్నందుకు సిగ్గుపడాలని విమర్శించారు. బీఎస్పీ పార్టీలో ఉన్నప్పుడు మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రాక్షసుడు ,కేసీఆర్ పాలన రాక్షస పాలన అని ప్రవీణ్ కుమార్ అనలేదా అని ఎంపీ మల్లు రవి నిలదీశారు.

## ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 37వ రోజూ కొనసాగుతున్న సహాయక చర్యలు



**చట్టం:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌లో 37వ రోజు రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతోంది. మిగతా ఆరుగురి ఆచూకీ కోసం గాలింపు చర్యలు నడుస్తున్నాయి. సహాయక బృందాల ఉన్నతాధికారులతో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రత్యేక అధికారి శివశంకర్ లోతేటి సమీక్ష సమావేశం నిర్వహించారు.సందర్భంగా శివశంకర్ లోతేటి మాట్లాడుతూ.. సహాయక బృందాలకు తెలుగు సంవత్సరాది విశ్వావసు నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఉగాది పండుగ నాడు కుటుంబాలకు దూరంగా ఉంటూ సహాయక చర్యల్లో పాల్గొంటున్న సహాయక సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని రక్షించడానికి ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఏ ఒక్క అవకాశాన్ని వదిలిపెట్టకుండా వివిధ రకాల నిష్ణాతులైన సిబ్బందిని, సాంకేతికతను ఉపయోగించుకుంటున్నట్లు తెలిపారు. మొదటి రోజు నుంచే టన్నెల్ లోపల రెస్క్యూ ఆపరేషన్ చేయగల ఆర్మీ సిబ్బంది, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్, సింగరేణి, హైడ్రా, రైల్వే, జీఎస్ ఐ, ఎన్‌జీఆర్ ఐ, ర్యాట్ హోల్ మైనర్స్ , ఐఐటీ మద్రాస్ ప్రొఫెసర్లు, కేరళ నుంచి ప్రత్యేక శిక్షణ పొందిన క్యాడవర్ డాగ్స్, రోబోటిక్ సహా అన్ని రకాల నిష్ణాతులను, సాంకేతికతను ఉపయోగించుకుంటూ టన్నెల్ లోపల చిక్కుకున్న వారిని వెలికి తీసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని చెప్పారు. ప్రతి రోజూ నిరంతరాయంగా కొనసాగుతున్న సహాయక చర్యలపై సమీక్షలు నిర్వహిస్తూ, పలు సూచనలు, సలహాలు అందజేస్తూ సహాయక పనులను వేగవంతం చేస్తున్నామని శివశంకర్ వివరించారు . నిర్విరామంగా డీ వాటరింగ్, ప్రక్రియలను చేపడుతూ, సహాయక పనులకు ఆటంకంగా ఉన్న స్టీల్‌ను తొలగిస్తూ లోకో ట్రైన్ ద్వారా టన్నెల్ బయటికి తరలిస్తున్నామని తెలిపారు. సొరంగం లోపల అత్యధికంగా ఉన్న మట్టి తవ్వకాలు చేపడుతూ కన్వేయర్ బెల్ట్ ద్వారా మట్టిని బయటకు తరలిస్తున్నట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ లోతేటి తెలియజేశారు.

## ఈ ఏడాది కేసీఆర్‌కు అనుకూలం.. రేవంత్ రెడ్డికి పదవీగండాలు ఎక్కువ..



**చట్టం :** ఈ ఏడాది రాష్ట్రంలో ఏ ఎన్నిక జరిగినా బీఆర్ఎస్‌దే విజయమని పంచాంగకర్త శ్రీ రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. కేసీఆర్‌కు ఈ ఏడాది సానుకూలంగా ఉంటుందని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్ ఉగాది వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా రాజేశ్వర సిద్ధాంతి పంచాంగ శ్రవణం చేశారు.కుజుడు నీచ స్థానంలో ఉన్నాడు కాబట్టి ఈ ఏడాది రైతులను పట్టించుకునే స్థితి ఉండదు. ప్రభుత్వం ప్రకటించిన పథకాలు నామమాత్రంగానే ముందుకు వెళ్లడానికి అవకాశం ఉంది. కుజుడు వ్యయ స్థానంలో స్తంభింపడి ఉన్నాడో.. కొద్దిరోజుల తర్వాత పోలీసు వ్యవస్థకు అధికారాలు ఎక్కువయ్యే అవకాశం ఉంది. ఈ ఏడాది చివరి వరకు కూడా ప్రభుత్వం చెప్పుచేతుల్లోనే అధికార దుర్వినయోగం అవుతుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారాలు జాగ్రత్తగా ఉండాలి.. కొత్త పెట్టుబడులు పెట్టకూడదు. సంవత్సరాంతంలో కొంత మెరుగుపడే అవకాశం ఉంటుంది.' అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ది కర్కాటక రాశి అని రాజేశ్వర సిద్ధాంతి తెలిపారు. ఈ రాశికి ఆదాయం 8, వ్యయం 2, రాజపూజ్యం 7, అవమానం 3 ఉందన్నారు. ఆశ్లేష నక్షత్రం, కర్కాటక రాశిలో కేసీఆర్ జన్మించారని.. మేష లగ్నం, బృహస్పతి ద్వితీయ స్థానంలో, శనైశ్చరుడు ఉచ్ఛ స్థానంలో ఉన్నాడని చెప్పారు. బృహస్పతి వ్యయంలో ఉన్నప్పటికీ అష్టమ స్థానంలో ఉన్న శనైశ్చరుడి ఇబ్బంది పోతుందని అన్నారు. ఫలితంగా కేసీఆర్ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఈ ఏడాది మళ్లీ ముఖ్యమంత్రిగా పట్టం పట్టడానికి అవకాశం ఉందని అన్నారు. బీఆర్ఎస్ పార్టీది ధనుస్సు రాశి అని చెప్పారు. ఈ ఏడాది పార్టీపై మీడియా దుష్ప్రచారం చేసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి బీఆర్ఎస్ పార్టీ నాయకులు మీడియాతో మాట్లాడేటప్పుడు చాలా జాగ్రత్తగా ఉండాలని హెచ్చరించారు. బృహస్పతి సప్తమి స్థితిలో ఉన్నాడు కాబట్టి.. వార్డు మెంబర్ నుంచి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయి వరకు ఏ ఎన్నికలు జరిగినా బీఆర్ఎస్ పార్టీదే విజయమని స్పష్టం చేశారు. కానీ రాజులు ఎన్నికలు పెట్టేందుకు ఇబ్బంది పడే పరిస్థితులు ఉన్నాయన్నారు. వారి రాజ్యాధికారం కాపాడుకునేందుకే తాపత్రయ పడాల్సి వస్తుందన్నారు. కోర్టులు ముందుకొచ్చి మొట్టికాయలు వేస్తేనే ఎన్నికలు పెట్టే పరిస్థితి వస్తుందని చెప్పారు. కాబట్టి ఈ ఏడాదిలో వీలైనంత ఎక్కువగా ఎన్నికలు వాయిదా పడే అవకాశం ఉందని తెలిపారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిది కన్యా రాశి అని చెప్పారు. ఈ రాశికి ఆదాయం 14, వ్యయం 2 రాజపూజ్యం 6, అవమానం 6గా ఉంటుందని తెలిపారు. అయితే ఇన్ని రోజులు మంచి స్థితిలో ఉన్న బృహస్పతి మే 14 రోజున స్థాన చలనం చెందుతాడని చెప్పారు. అప్పటి నుంచి పదవీగండాలు ఎక్కువయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.

## ఆ పరిస్థితులు మారిపోయాయి.. లైట్ తీసుకోవద్దు



**చట్టం సిద్దిపేట :** మన ఆచార సంప్రదాయాలను కాపాడుకోవాలని.. ముందు తరాలకు అందించాలని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు తెలిపారు. ఆదివారం నాడు సిద్దిపేట బ్రాహ్మణ సంక్షేమ పరిషత్‌లో శ్రీ విశ్వావసు నామ తెలుగు నూతన సంవత్సర ఉగాది ఉత్సవం పంచాంగ శ్రవణంలో హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడారు. విశ్వావసు నామ సంవత్సరం సిద్దిపేట, రాష్ట్ర ప్రజలంతా సుఖశాంతులతో క్షేమంగా ఉండాలని హరీష్‌రావు అన్నారు. గతంలో పంచాంగ శ్రవణానికి చాలా ప్రాముఖ్యత ఉండేదని.. అది ఆధునిక ప్రపంచంలో క్రమంగా కోల్పోతుందని హరీష్‌రావు చెప్పారు. అందరూ యూట్యూబ్‌లోనే జాతకం చూసుకుంటున్నారని తెలిపారు. రానురాను పంచాంగ శ్రవణ ప్రాముఖ్యం తగ్గుతుందన్నారు. నేడు మన చేతిలో ఉన్న మొబైల్ మనల్ని ఏకాగ్రతగా ఉండనియడం లేదని చెప్పారు. ఎమ్మెల్యేగా సిద్దిపేటలో బ్రాహ్మణ పరిషత్ భవనాన్ని, సీఎంగా దేశంలోనే మొట్ట మొదటి సారిగా బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసిన ఘనత కేసీఆర్‌ది అని చెప్పారు. బ్రాహ్మణులు బాగుంటే దేవుడికి పూజాదికాలు బాగా అందుతాయన్నారు. సమాజం సుభిక్షంగా ఉంటుందని హరీష్‌రావు తెలిపారు. దేవాలయ ఉద్యోగులకు ప్రతినెల ఒకటో తేదీన ప్రభుత్వ ఖజానా నుంచి కేసీఆర్ జీతాలు అందించారని హరీష్‌రావు చెప్పారు. వేదాలను, దేవుడిని, బ్రాహ్మణులను గౌరవించే వ్యక్తి కేసీఆర్ అని చెప్పుకొచ్చారు. సిద్దిపేట బ్రాహ్మణ పరిషత్తును ఒక ఆధ్యాత్మిక వేదికగా మార్చాలని అన్నారు. ప్రతి సమాజానికి ఆధ్యాత్మిక భావన ఎంతో ముఖ్యమని.. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు, పోలీసులు చేయలేని పనిని దేవుడిపై భక్తితో చేయగలుగుతామని అన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV


# శ్రీమంతులే కాదు.. పేదలు తినాలి



**చట్టం హైదరాబాద్:** శ్రీమంతులు తినే సన్న బియ్యం.. ఇకపై పేదలూ తింటారని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా అర్హులందరికీ తమ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. రేషన్ కార్డులోని సభ్యులు ఒక్కొక్కరికీ 6 కిలోల చొప్పున సన్నబియ్యం అందిస్తామని తెలిపారు. ఆదివారం సూర్యాపేట్ జిల్లాలోని హుజూర్‌నగర్‌లో ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉగాది పండగ రోజు ఈ పథకం ప్రారంభించడం తనకు సంతోషంగా ఉందన్నారు. పేదలకు కడుపు నిండా అన్నం పెట్టేందుకే ఈ సన్నబియ్యం పథకం అమలు చేస్తున్నామని ఆయన స్పష్టం చేశారు.పండగలకే కాదు.. ప్రతిరోజూ పేదలకు తెల్ల అన్నం తినాలని ఆయన ఆకాంక్షించారు. పేదలకు ఆహార భద్రత కోసమే ప్రజాపంపిణీ వ్యవస్థ ఉందని పేర్కొన్నారు. పీడీఎస్‌ను 70 ఏళ్ల క్రితమే కాంగ్రెస్ అమలు చేసిందని.. దీనిని నాటి టీడీపీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎన్టీఆర్ కొనసాగించారని గుర్తు చేశారు. అయితే దొడ్డు బియ్యం ఇస్తే చాలా మంది అమ్ముకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేదలు దొడ్డు బియ్యం తినడం లేదని.. మిల్లర్ల మాఫియాలోకి వెళ్తోందని విమర్శించారు. దొడ్డు బియ్యంతో ఏటా రూ.10 వేల కోట్ల దోపిడీ చేస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి వివరించారుఈ సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుందన్నారు. చరిత్రలో ఎవరు సీఎం అయినా ఈ పథకం కొనసాగించాల్సిందేనని స్పష్టం చేశారు ఇది తెలంగాణ ప్రజల అదృష్టమని ఆయన అభివర్ణించారు. నల్గొండ రైతాంగాన్ని ఆదుకోవడానికి నెహ్రూ కాలం నుంచి.. నేటి వరకు కాంగ్రెస్ పార్టీ ఎన్నో ప్రాజెక్టులు నిర్మించిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేశారు. అయితే ప్రతిష్టాత్మక ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో నాటి సీఎం కేసీఆర్ నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. ఏడాదికి కిలోమీటర్ తవ్వినా ఈ ఎస్ఎల్‌బీసీ టన్నెల్ పూర్తయ్యేదని ఆయన చెప్పారు. కేసీఆర్ కట్టింది కాళేశ్వరం కాదు.. కూలేశ్వరం అని ఆయన ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు మూడేళ్లలోనే కూలిపోయిందని సీఎం రేవంత్ రెడ్డి ఎద్దేవా చేశారు. శకునం చెప్పే బల్లి.. కుడితిలో పడి చచ్చినట్లుగా బీఆర్ఎస్ పార్టీ నేతల పరిస్థితి ఉందని ఆయన విమర్శించారు. సన్న బియ్యం ఎలా ఇస్తారని వారు శాపనార్థాలు పెడుతున్నారన్నారు. కానీ తమ సంకల్పబలం చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు. అర్హులైన అందరికి ఈ సన్న బియ్యం పథకాన్ని అందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా ప్రకటించారు. అలాగే రైతు రుణ మాఫీ కూడా చేశామన్నారు. తనకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు నందికి పందికి ఉన్నంత తేడా ఉందన్నారు. అయినా.. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్.. తనతో పోల్చుకోవడం ఏమిటని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.

## ఘనంగా నరసింహస్వామి ఊరేగింపు

**చట్టం చెన్నేకొత్తపల్లి:** మండలంలోని మేడాపురం గ్రామంలో శనివారం ప్రారంభమైన లక్ష్మీనరసింహస్వామి ఉత్సవాలు వైభవంగా జరుగుతు న్నాయి. ప్రతి ఏటా ఉగాది పండు గను పురస్కరించుకుని ఇక్కడ నా లుగురోజుల పాటు ఉత్సవాలు నిర్వహిస్తారు. అందులో భాగంగా ఆదివారం మూడో రోజు స్వామి వారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి తెల్లవారుజామున నుంచి గ్రామంలో ఊరేగించారు. స్థానికులే కాకుండా చుట్టు గ్రామల నుంచి భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చారు. అదేవిధంగా ఆలయం చు ట్టూ పలహారపు బండ్లను తిప్పారు. సాయంత్రం స్వామివారి పంజుసేవకు కర్ణాటక ప్రాంతం నుంచి కూడా భక్తులు పెద్దఎత్తున తరలివచ్చారు.పండుగను పురస్కరించుకుని మండలపరిధిలోని ఒంటికొండ గ్రామంలో అక్కదేవతల ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. కొడప గానిపల్లి సమీపం నుంచి ప్రారంభమైన ఊరేగింపు ఆమిదాలకుంట, ప్రసన్నాయపేట, ఓబుళంపల్లి మీదుగా ఆదివారం సాగింది. ఆలయం చుట్టూ పలహారపు బండ్లు తిప్పారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు బారీగా తరలివచ్చి అక్కదేవతలను దర్శించుకుని పూజలు చేశారు. నాలుగురోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలు సోమవారం పరుష, కుంకాల కార్యక్రమంతో ముగుస్తాయి.










## పాస్టర్ మృతిపై విచారణ నిర్వహించాలి




**చట్టం, రామభద్రపురం:** పాస్టర్ పగడాల ప్రవీణ్ మృతిపై ప్రభుత్వం చిత్తశుద్ధితో విచారణ జరిపించాలని ఆరికతోట ఏడీఎం బాప్టిస్‌ట్ చర్చి కాపరుల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి ప్రెసిడెంట్ చంద్రశేఖర్, కార్యదర్శి జార్జి ఎబినేజర్‌లు మాట్లాడుతూ దైవ సేవకులపైన దాడులకుపాల్పడడం హేయమైన చర్యఅని,దేశంలో అందరూ సోదర సమానత్వంతో కలిసిమెలిసి ఉంటున్న తరుణంలో మైనా రిటీలపై హత్యలకు పాల్పడడం ప్రజాస్వామ్యవ్యవస్థను విచ్చినంచేయడమే నన్నారు.ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం విచారణ వేగవంతం చేసి పోస్టుమార్టం రిపోర్టు వెల్లడించాలని సీబీఐ విచారణకు అప్పగించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సంఘ పెద్దలు, మాజీ సర్పంచ్ పెంకి భీమయ్య, సున్నపు ఆదయ్య, చర్చి ఫాస్టర్ సురేష్‌కు మార్, రవికుమార్, బాబ్జీ, పెంకి శేఖర్‌బాబు, రేజేటి అప్పారావు, జయరాజు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించాలి




**చట్టం, దండేపల్లి:** గిరిజన గూడలలో నివాసం ఉంటున్న ఆదివాసి గిరిజనుల సమస్యలను వెంటనే ప్రభుత్వం పరిష్క రించాలని సీఐటీయూ జిల్లా నాయకులు ఎస్కే అబ్దుల్ అంబటి లక్ష్మణ్ లు డిమాండ్ చేశారు. మండలంలోని రాజుగూడలో ఆదివారం ఆదివాసి గిరిజనులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని నెలకొన్న సమ స్యలను అడిగి తెలుసుకున్నారు. వారు మాట్లాడుతూ గిరిజనులకు ఇం దిరమ్మ ఇండ్లు లేక పూరిగుడెలలో నివాసం ఉంటు కాలం వెల్ల దీస్తు న్నారు. వారికి సరైన ఇంటి స్థలాలు లేక అనేక ఇబ్బందులు పడు తున్నారు. అర్హులైన గిరినులకు రేషన్‌కార్డు లేకపోవడంతో సంక్షేమ పథ కాలు అందడం లేదన్నారు. గ్రామాలోని సరైన రోడ్డు సౌకర్యాలు, డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేవన్నారు. ఇప్పటికైన ప్రభుత్వం స్పందించి గిరిజన గూడలల్లో మౌలిక వసతులు కల్పించి ఆదివాసి గిరిజనులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆదివాసి గిరిజన సంఘం నాయకులు కట్నాక సుజాత, కొమరం లక్ష్మి, కోట్నాక జలపతి, కనక దాపారావు, గిరిజనులు పాల్గొన్నారు.

## నేటి నుంచి భద్రాచలంలో శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలు



**చట్టం,భద్రాచలం:** దక్షిణాది అయోధ్య భద్రాచలం సీతారామ చంద్రస్వామి వారి ఆలయంలో ఉగాది సందర్భంగా శ్రీరామనవమి (Sri Rama Navami) బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో భద్రాద్రిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఏప్రిల్ 2న ధ్వజపట లేఖనం, 3న గరుఢాదివాసం, 4న అగ్నిప్రతిష్ఠ, ధ్వజారోహణం, 5న ఎదుర్కోలు, 6న నవమి సందర్భంగా సీతారామ కల్యాణోత్సవం నిర్వహించనున్నారు. అదేరోజు పునర్వసు దీక్ష ప్రారంభం కానుంది. ఏప్రిల్ 7న మహాపట్టాభిషేకం, 12న చక్రతీర్థం, శ్రీపుష్పయాగంతో ఉత్సవ సమాప్తి కానుంది.

## ఎల్లారెడ్డిలో విషాదం.. చెరువులో మునిగి తల్లి, ముగ్గురు పిల్లలు మృతి



**చట్టం, కామారెడ్డి:** కామారెడ్డి జిల్లా (Kamareddy) ఎల్లారెడ్డి మండలం వెంకటాపురంలో విషాదం చోటుచేసుకున్నది. చెరువులో పడి ముగ్గురు పిల్లలు మృతి చెందారు. వారిని రక్షించేందుకు చెరువులోకి దిగిన తల్లి కూడా నీటిలో మునిగి చనిపోయారు. మృతులను మౌనిక (26), మైథిలి (10), అక్షర (8), వినయ్‌గా గుర్తించారు. మొదట పిల్లలంతా స్నానం చేసేందుకు చెరువులో దిగారు. అక్కడ భారీ గుంత ఉండటంతో వారు మునిగిపోయారు. పిల్లలను కాపాడేందుకు మౌనిక చెరువులో దిగి ప్రమాదవశాత్తు మృతి చెందారు.విషయం తెలుసుకున్న గ్రామస్థులు, కుటుంబ సభ్యులు అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. పిల్లల మృతదేహాలను వెలికితీయగా, మౌనిక కోసం గాలిస్తున్నారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మౌనిక తన పిల్లలతో కలిసి చెరువు వద్ద బట్టలు ఉతకడానికి వెళ్లారని పోలీసులు వెల్లడించారు. పండుగ పూట కే కుటుంబంలో నలుగురు చనిపోవడంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

## తెలంగాణలో టీడీపీకి పూర్వ వైభవం..



**చట్టం, హైదరాబాద్:** తెలంగాణలో టీడీపీ (TDP)కి పూర్వ వైభవం తీసుకరానున్నామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు చెప్పారు. హస్తినాపురం డివిజన్‌లోని రోషన్‌దౌలా బస్తీలో శనివారం ఎల్బీనగర్ టీడీపీ హడ్‌హక్ కమిటీ మెంబర్ వై.వెంకట్‌గాంధీ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింహులు హాజరై ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు పంచిపెట్టారు. ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ తెలంగాణలో టీడీపీకి లీడర్, క్యాడర్ ఉన్నారన్నారు. వెంకటగాంధీ మాట్లాడుతూ టీడీపీకి ఎల్బీనగర్ నియోజకవర్గంలో భలమైన నాయకులు, కార్యకర్తలు ఉన్నారని, రాబో యే రోజుల్లో ఎల్బీనగర్‌లో టీడీపీ జెండా ఎగరనున్నదని అన్నారు. టీడీపీ మల్కాజిగిరి పార్లమెంట్ కన్వీనర్ కందికంటి అశోక్‌కుమార్, నాయకులు పెంటయ్య, సురేష్ నాయుడు, ప్రసాద్‌బాబాయ్, సురేష్ పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల పార్టీ టీడీపీ : వెంకట్‌గాంధీ

**వనస్థలిపురం :** బడుగు, బలహీన వర్గాలను కేవలం ఓటు బ్యాంకు కోసమే వాడుకుంటున్న తరుణంలో వారికి రాజకీయ అవకాశాలను కూడా కల్పించాలన్న సంకల్పంతో ఏర్పడిన పార్టీ తెలుగుదేశం పార్టీ అని ఎల్బీనగర్ టీడీపీ హడ్‌హక్ కమిటీ సభ్యుడు వై.వెంకట్‌గాంధీ పేర్కొన్నారు. టీడీపీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని వనస్థలిపురం డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్ చౌరస్తా వద్ద వనస్థలిపురం కంటెస్టెడ్ కార్పొరేటర్ వెలగ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శనివారం ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి టీడీపీ జెండాను ఆవిష్కరించారు. వై.వెంకట్‌గాంధీ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు సురేష్‌నాయుడు, ప్రసాద్ బాబాయ్, సురేష్, కృష్ణవేణిరెడ్డి, మురళీధర్‌రెడ్డి, మరాటి భిక్షపతి, మల్లేష్‌యాదవ్, ఫణి, ప్రవీణ్, మహేష్, కరణ్‌చౌదరి పాల్గొన్నారు.

**హయత్‌నగర్ :** టీడీపీ ఆవిర్భావ దినోత్సవాలను హయత్‌నగర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్కాజిగిరి టీడీపీ పార్లమెంటు కమిటీ సభ్యుడు సింగిరెడ్డి మురళీధర్‌రెడ్డి టీడీపీ జెండాను ఎగురవేశారు. అనంతరం ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. కార్యక్రమంలో టీడీపీ హయత్‌నగర్ డివిజన్ అధ్యక్షుడు మరాటి భిక్షపతి, మన్సూరాబాద్ డివిజన్ అధ్యక్షుడు దుర్గం మల్లేషయాదవ్, సీనియర్ నాయకులు శ్రీనివాస్‌గౌడ్, సత్యనారాయణగౌడ్, ప్రవీణ్, మహేందర్, కరణ్‌చౌదరి, సుధాకర్‌గౌడ్, రమేష్‌గౌడ్, శివానాయక్, రాజునాయక్ పాల్గొన్నారు.

## బ్యాంకాక్ భూకంపం.. క్షేమంగా హైదరాబాద్‌కు తెలంగాణ ఎమ్మెల్యే కుటుంబం

**చట్టం, హైదరాబాద్:** థాయ్‌లాండ్, మయన్మార్ దేశాల్లో చోటు చేసుకున్న వరుస భూకంపాలు తీవ్ర విధ్వంసాన్ని మిగిల్చాయి. శుక్రవారం నాడు సంభవించిన భూకంపాల ధాటికి.. వందల నిర్మాణాలు కుప్పకూలాయి. మయన్మార్, థాయ్‌లాండ్ రెండు దేశాల్లో కలిపి వందల మంది మృతి చెందారు.. చాలా మంది గాయపడ్డారు. రెండు దేశాల ప్రభుత్వాలు సహాయక కార్యక్రమాలను కొనసాగిస్తున్నాయి. జనాలు భయంతో ప్రాణాలు గుప్పిట్లో పట్టుకుని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. తెలంగాణ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ కుటుంబం బ్యాంకాక్‌లో చిక్కుకుపోయారు. వారు క్షేమంగా ఇంటికి చేరాలని ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, పార్టీ కార్యకర్తలు ప్రార్థించారు.

## నలుగురు కవలలు క్షేమంగా ఇంటికి..




**చట్టం, హైదరాబాద్ సిటీ:** దాదాపు నెల రోజులపాటు వైద్యుల సంరక్షణలో ఉన్న నలుగురు చిన్నారులు క్షేమంగా ఇంటికి వెళ్లారు. శనివారం నిలోఫర్ ఆస్పత్రిలో వివరాలను వైద్యులు వెల్లడించారు. నగరంలోని హస్తినాపురానికి(Hastinapur) చెందిన అమృత పురిటి నొప్పులతో నెలల నిండకుండానే(7 నెలలు) ఫిబ్రవరి 22న ఆస్పత్రికి వచ్చింది. వెంటనే ఆమెకు ఆపరేషన్ చేయాగా ఒకే కాన్పులో నలుగురు కవలలకు జన్మనిచ్చింది. వీరిలో ఇద్దరు మగపిల్లలు, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. నెలలు నిండకుండానే పుట్టినందున శ్వాస సంబంధిత సమస్యలతో వెంటిలేటర్ అవసరం పడింది.నిలోఫర్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రవికుమార్(Nilofer Hospital Superintendent Dr. Ravikumar), డిపార్ట్మెంట్ ఆఫ్ నియోనోటాలజీ ప్రొఫెసర్ స్వప్న పర్యవేక్షణలో పది రోజులపాటు వెంటిలేటర్‌పై ఉన్న కవలలకు హ్యూమన్ మిల్క్ బ్యాంక్ నుంచిపాలు అందజేశారు. దాంతో ఆ పిల్లలు ఇన్ఫెక్షన్, జాండిస్, కంటి సమస్యల నుంచి బయటపడ్డారు. 35 రోజుల చికిత్స తర్వాత శనివారం నలుగురు కవలలు ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ చేసినట్టు వైద్యులు తెలిపారు

## కంకర తేలిన రోడ్డుతో ఇబ్బందులు



**చట్టం, మిడ్జిల్ :** మండలంలోని పలు గ్రామాలకు సరైన రోడ్డు సౌకర్యం లేక ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. కంకర తేలిన రోడ్లపై అతి కష్టం మీద ప్రయాణాలు సాగిస్తున్నా.. పాలకులు పట్టించుకోవడం లేదు. ప్రతీ పల్లెకు రోడ్డు, తాగునీరు, విద్యుత్ వంటి కనీస సౌకర్యాలు కల్పించాల్సిన పాలకులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పల్లె ప్రజల కష్టాలను పట్టించుకోవడం లేదు. వివరాల్లోకి వెళ్తే.. మండలంలోని దోనూర్, చౌటకుంటతండా గ్రామాల మధ్యన కంకర తేలిన రోడ్డుతో ప్రయాణం నరకయాతనగా మారిందని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనం వ్యక్తం చేస్తున్నారు. నిత్యం దోనూర్ నుంచి చౌటకుంటతండా మీదుగా మండల కేంద్రానికి ప్రజలు వివిధ పనుల నిమిత్తం రాకపోకలు సాగిస్తుంటారు. కానీ మూడు కిలోమీటర్ల దూరం ఉన్న రోడ్డు మొత్తం కంకర తేలడంతో పలుమార్లు ద్విచక్రవాహనదారులు కిందపడి ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రోడ్డును బాటు చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## తాగునీటి కోసం అల్లాడుతున్నారు!



**చట్టం, సీతంపేట రూరల్:** సీతంపేట ఐటీడీఏ పరిధిలోని లాడ గిరి శిఖర గ్రామస్థులు తాగునీటి సమస్యతో సతమతమవుతున్నారు. వేసవి ఎండలు ముదరడంతో బిందెడు నీటి కోసం నానా అవస్థలు పడుతున్నారు. మండల కేంద్రానికి కేవలం ఏడు కిలోమీటర్ల దూరంలోనే ఆ గ్రామం ఉన్నా.. తాగునీటి సమస్య పరిష్కారం కాకపోవడంపై సర్వత్రా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. వాస్తవంగా గత వైసీపీ ప్రభుత్వ హయాంలో లాడ గ్రామంలో మినీ రక్షిత నీటి పథకంతో పాటు బోరును కూడా ఏర్పాటు చేశారు. అయితే నేటికి సుమారు రెండేళ్లు గడుస్తున్నా.. ఇంతవరకు విద్యుత్ కనెక్షన్ ఇవ్వలేదు. దీంతో దాని నుంచి నీరు రావడం లేదు. రక్షిత నీటి పథకం ట్యాంకు దిష్టిబొమ్మలా మారింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఏటా వేసవిలో గిరిజనులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ గ్రామంలో ఉన్న పది గిరిజన కుటుంబాలు చందాలు వేసుకుని కొండ దిగువ ప్రాంతంలో నిల్వ ఉండే నీటిని పైప్‌లైన్ ద్వారా గ్రామం వరకు తీసుకొచ్చి దాహార్తిని తీర్చుకుంటున్నారు. అయితే ప్రస్తుత ఎండల నేపథ్యంలో ఆ ఊటనీరు కూడా అడుగంటింది. దీంతో గ్రామంలో తాగునీటి ఎద్దడి నెలకొంది. ఏటా వేసవిలో గ్రామస్థులు నీటి కష్టాలు ఎదుర్కొంటున్నా.. పట్టించుకునే వారే కరువయ్యారు. మినీ రక్షిత నీటి పథకం వినియోగంలోకి తీసుకురావాలని ఎన్నోసార్లు అధికారులకు విన్నవించినా ప్రయోజనం లేకుండా పోయిందని లాడ గ్రామస్థులు శంకర్రావు, సుధాకర్, బిడ్డిక అబ్బాయి ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మినీ రక్షిత నీటి పథకాన్ని వినియో గంలోకి తేవాలని వారు కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ సత్యంను వివరణ కోరగా.. ‘లాడ గ్రామంలో మినీ రక్షిత నీటి పథకాన్ని పరిశీలిస్తాం. సమస్య ఏమిటో గుర్తిస్తాం. గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తాం.’ అని తెలిపారు.

CHATTAM NEWS

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## నీలా పిఏసిఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు



**చట్టం రెంజల్ :** నీలా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు మిర్జా ఇమామ్ బేగ్ ఆధ్వర్యంలో ఉగాది పర్వదినాన కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొనుగోలు కేంద్రం ఏర్పాటు శుభ సందర్భముగా గ్రామ ప్రజలకు ముందుగా ఉగాది పర్వదిన శుభాకాంక్షలు, మరియు రంజాన్ పర్వదినాన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షులు మీర్జా ఇమామ్ బేగ్ మాట్లాడుతూ, ప్రతి ఒక్క రైతు కొనుగోలు కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పండించిన పంటను తేమ శాతం గుర్తించి కొనుగోలు కేంద్రం ద్వారా అమ్మడం ద్వారా ప్రభుత్వం నిర్ణయించిన గిట్టుబాటు ధర ఏ గ్రేడ్ కు 2320 రూపాయలు, బి గ్రేడ్ కు 2300 రూపాయలు, పొందవచ్చని తెలిపారు. కొనుగోలు కేంద్రానికి సంబంధించిన అన్ని పరికరాలు, సదుపాయాలు కార్యవర్గ సభ్యుల సహకారంతో అందుబాటులో ఉన్నాయని తెలిపారు. రైతులు ప్రైవేట్ దళారులకు అమ్మినట్లయితే గిట్టుబాటుదారును కోల్పోయి నష్టపోతారని తెలిపారు. నీల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లోని సభ్యత్వం ఉన్న ప్రతి ఒక్కరూ సంఘం అభివృద్ధి కొరకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు లాయక్ అలీ, ఎన్ బలరాం , గోసుల గంగ కిషన్, మదారి నిసార్, మాజీ ఎంపీపీ గోసుల గంగా కృష్ణ, మండల ప్రజా పరిషత్ ఉపాధ్యక్షులు యోగేష్, నాయకులు రాఘవేందర్, సుభాష్, సహకార సంఘం కార్యదర్శి రాందాస్, కార్యాలయ సిబ్బంది ఎం శంకర్, అర్జాజ్, గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వీర హనుమాన్ విజయాత్ర పోస్టర్ల ఆవిష్కరణ



**చట్టం ఎల్లారెడ్డి:** ఎల్లారెడ్డి మండల కేంద్రంలోని శ్రీ ముత్యాల పోచమ్మ ఆలయం నందు విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఎల్లారెడ్డి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం "వీర హనుమాన్ విజయాత్ర పోస్టర్లు విడుదల" చేసినట్లు విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ శాఖ తరపున తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 12వ తారీకున శనివారం వీర హనుమాన్ విజయ యాత్ర నిర్వహించనున్నమని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా నిర్వహించనున్నామని ఉదయం అభిషేకం,గోపూజ, హోమం మధ్యాహ్నం 1:00 గంటకి అన్న ప్రసాద వితరణ, సాయంత్రం 4:00 గంటలకు పప్పు హనుమాన్ మందిర్ సాతల్లి బేస్ ఎల్లారెడ్డి నుండి శోభాయాత్ర ప్రారంభం కానున్నదని కావున విశ్వహిందూ పరిషత్ బజరంగ్దళ్ ఆధ్వర్యంలో ఈ రాబోయే వీర హనుమాన్ శోభాయాత్రకి ఎల్లారెడ్డి పట్టణ మరియు పరిసర ప్రాంతాల వారు ప్రతి ఒక్కరు ఈ శోభాయాత్రలో పాల్గొని భక్తి శ్రద్ధలతో పాల్గొని హనుమంతుని యొక్క ఆశీర్వాదం పొంది ఈ శోభాయాత్రను విజయవంతం చేయాలనీ కోరారు.

## శ్రీ కాలభైరవ స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే మదన్మోహన్



**చట్టం ఎల్లారెడ్డి:** విశ్వావస నామ సంవత్సర ఉగాది సందర్భంగా రామారెడ్డి మండలం ఇసన్నపల్లి శ్రీ కాలభైరవ స్వామి ని దర్శించుకొని ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్ మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ మాట్లాడుతూ.. ముందుగా ఎల్లారెడ్డి నియోజకవర్గ ప్రజలకు ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ సమావేశంలో కాలభైరవ స్వామి ఆలయ అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలనీ ప్రభుత్వాన్ని కోరగా ప్రభుత్వం ఆలయ అభివృద్ధికి రూ.1కోటి రూపాయల నిధులు కూడా మంజూరు చేయడం జరిగింది అని తెలియజేశారు.

## ఈద్ఉల్ఫితర్ శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు...



**చట్టం సిద్దిపేట ప్రతినిధి:** ఈద్ఉల్ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు రాష్ట్ర మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు శుభాకాంక్షలు తెలిపారు.ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. రంజాన్ పండగను అధికారికంగా ప్రకటించిన ఘనత కెసిఆర్ గారిది. ప్రతి యేటా పేద ముస్లింలకు తోపలు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం బి ఆర్ ఎస్ ప్రభుత్వమని గుర్తు చేశారు.. ముస్లిం సోదర సోదరీమణులు నెల రోజుల పాటు చేసిన ఉపవాస దిక్ష ఫలించి ఆ అల్లా దయతో రాష్ట్ర ప్రజలందరు బాగుండాలని కోరారు.

## గోర్ బోలి భాషను 8వ షెడ్యూల్లో చేర్చాలి



**చట్టం, ముధోల్ :** కేంద్ర ప్రభుత్వం గోర్ బోలి భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలని తెలంగాణ గిరిజన శక్తి నిర్మల్ జిల్లా అధ్యక్షుడు భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామనాథ్ నాయక్ ఆదివారం డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.. గోర్ బోలి భాషను గత కొన్ని శతాబ్దాలుగా మౌఖికంగా మాత్రమే బతికించుకుంటున్నామన్నారు. వందల ఏళ్లుగా తమ లంబాడి భాషకు లిపి లేదన్నారు. మారుతున్న ఆధునిక కాలంలో అందరూ మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థానంలో ఉన్న మేము మా లిపిని కనుమరుగు చేస్తున్నారని అన్నారు రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడంతో లిపి భాష బతుకుతుందని పేర్కొన్నారు.

## డిఎస్పీ కారండే మహేందర్ కు సన్మానం



**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని కిర్గుల్ (బి) గ్రామానికి చెందిన కరండే మహేందర్ రాష్ట్ర ప్రభుత్వం ఈ రోజు విడుదల చేసిన గ్రూప్ 1 లో డిఎస్పీగా నియమకమయ్యారు. డీఎస్పీగా నియకమైన కె. మహేందర్ ను శాలువతో సత్కరించి మిఠాయిలు తినిపించారు. కార్యక్రమంలో ఆదివారం బాసర మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షుడు జంగం రమేష్, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు కె గంగాధర్, మాజీ ఎంపిటిసి శ్యామ్ సుందర్, ఉపాధ్యాయుడు జ్ఞానేశ్వర్ వున్నారు. అంతకుముందు ఉపాధ్యాయులు మాట్లాడుతూ మహేందర్ తమ సొంత గ్రామంలోని మొదటి తరగతి నుండి పదవ తరగతి వరకు చదువుకొని ఉన్నత విద్య కోసం ప్రాంతీయ ప్రాంతంలోని చదువుకున్నారు. మొదటి తరగతి నుండి చదువుపై ఆసక్తి పెంచుతూ శ్రద్ధగా నిత్యం పుస్తక పఠనంతో ఉండడంతో మొదటి దశలోని ఎస్సై ఉద్యోగం పొందగా 10 లో ఉంటూ సెలువుపై హైదరాబాద్ నగరంలో కోచింగ్ తీసుకొని ఇటీవల వెలువడిన గ్రూప్ వన్ జాబితాలో డిఎస్పీగా నియమకం కావడం ముధోల్ నియోజకవర్గం నుండి తొలి వ్యక్తిగా ఎంపిక కావడం చాలా అదృష్టకరమని అభివర్ణించారు. దీనితో కరెండే మహేందర్ కు స్నేహితులు శ్రేయోభిలాషులు బంధువులు చదువు చెప్పిన తోటి ఉపాధ్యాయులు గ్రామస్తులు తదితరులు అభినందించారు.

# "మామిడి పువ్వుకు మాట వచ్చింది!

- "కోకిల గొంతుకు కూత వచ్చింది!
- "వేప కొమ్మకి పూత వచ్చింది! "పసిడి బెల్లం తోడు వచ్చింది!
- "గుమ్మానికి పచ్చ తోరణం వచ్చింది! "పండుగ మన ముందుకు వచ్చింది!
- శ్రీ విశ్వా వసు నామ సంవత్సర 'తెలుగు నూతన సంవత్సర ఉగాది శుభాకాంక్షల...





**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** ఉగాది పచ్చడిలో ఆరు రుచులు.. ఆరు సంకేతాలకు సూచికం....ఉగాది పండుగ అంటే ముందుగా అందరికి గుర్తొచ్చేది.. ఉగాది పచ్చడి.. కొత్త సంవత్సరం రోజు షఢ్రుచుల తో తయారు చేసే ఉగాది పచ్చడి ఆరోగ్యానికి ఎంతో మంచిదని చెపుతుంటారు. ఇందులో ఉండే ఆరు పదార్థాలు... ఆరు సంకేతాలను సూచిస్తాయి. ఇప్పుడు వాటి గురించి తెలుసుకుందాం. ఉగాది పచ్చడిని ఒక్కో చోట ఒక్కో విధంగా తయారు చేస్తుంటారు. కానీ, ఎక్కడి వాళ్లైన సరే.. అందులో తీపి, పులుపు, ఉప్పు, కారం, చేదు, వగరు అనే ఆరు రుచులను తప్పకుండా ఉండేలా చూస్తారు. ఈ పచ్చడి కోసం చెరకు, అరటి పళ్ళు, మామిడి కాయలు, వేప పువ్వు, చింతపండు, జామకాయలు, బెల్లం, జీలకర్ర, మిరపకాయ వంటివి వాడుతుంటారు. ఇన్ని కలిపి చేసిన ఉగాది పచ్చడిని ఒక మహౌషధమని అంటారు పెద్దలు. ఈ ఉగాది పచ్చడిని ఈ పండుగ నుంచి శ్రీరామనవమి వరకూ లేదా చైత్ర పౌర్ణమి వరకు ప్రతిరోజూ తింటే శరీరంలో రోగ నిరోధక శక్తి పెరుగుతుందని, ఆ సంవత్సరమంతా రోగాలేవీ దరిచేరవనే నమ్మకం కూడా ఉంది. ఆయుర్వేద శాస్త్రం ప్రకారం ఉగాది పచ్చడిని 'నింబ కుసుమ భక్షణం', 'అశోకకళికా ప్రాశనం' అంటారు. రుతువులలో వచ్చే మార్పుల వల్ల వచ్చే రోగాల నుంచి రక్షణగా, ఈ పచ్చడిని ఔషధంగా తీసుకోవడం పూర్వం నుంచే ఆనవాయితీగా వస్తోంది. ఉగాది పచ్చడిలో ఉండే వేప పువ్వు కడుపులో ఉన్న నులిపురుగులను చంపేస్తుంది. వేపగాలి ఆటలమ్మ, అమ్మోరు లాంటి అంటురోగాలను దగ్గరకి రానివ్వకుండా కాపాడుతుంది. మామిడి యాంటీ వైరల్ లక్షణాలు కలిగి ఉంది. మిరియాలు దగ్గు, జలుబు, పైత్యాలను అదుపులో ఉంచుతాయి. బెల్లం రక్తాన్ని శుద్ధి చేస్తుంది. చింతపండు మలబద్ధకాన్ని, నీరసాన్ని తగ్గిస్తుంది. ఉప్పు ఎండాకాలంలో వచ్చే డీ హైడ్రేషన్ని తగ్గిస్తుంది. సంవత్సరం అంతా ఎదురయ్యే మంచి చెడులను, కష్ట సుఖాలను సమానంగా తీసుకోవాలనే సందేశాన్ని కూడా ఉగాది పచ్చడి ఇస్తుంది.

1)..బెల్లం .. తీపి : సంతోషానికి
2)..ఉప్పు : జీవితంలో ఉత్సాహానికి
3)..వేప పువ్వు... చేదు: బాధ తాలూకు అనుభవాలకు
4)..చింతపండు... పులుపు : నేర్పుగా వ్యవహరించాల్సిన పరిస్థితులకు, 5)..పచ్చి మామిడి ముక్కల.. పులుపు: కొత్త సవాళ్లకు, 6).. కారం సహనం కోల్పోయేట్టు చేసే పరిస్థితులకు సంకేతం అని చెప్పుతారు..

## ఘనంగా నూతన సంవత్సర ఉగాది వేడుకలు

- పంటలు సంవృద్ధిగా పండి, రైతులు సంతోషంగా ఉంటున్నారు..
- ఒకటో తేదీ నుండి పేదలకు రేషన్ కార్డుల ద్వారా సన్న బియ్యం పంపిణీ : పూజల హరికృష్ణ
- పాల్గొన్న నియోజకవర్గ ఇన్చార్జ్ పూజల హరికృష్ణ




**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి పాలన ను దేవుళ్ళు సైతం ఆశీర్వదిస్తున్నారని, తెలుగు నూతన విశ్వాస నామ సంవత్సర ఉగాది పంచాంగంలో ఈ సంవత్సరం పంటలు సమృద్ధిగా పండి రైతులు సంతోషంగా ఉంటారని ఉండటమే అందుకు నిదర్శనం అని సిద్దిపేట కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి పూజల హరికృష్ణ అన్నారు. ఆదివారం ఉగాది నూతన సంవత్సర వేడుకలను సిద్దిపేట పట్టణంలోని క్యాంప్ ఆఫీసులో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అర్చకులు పూజా కార్యక్రమాల, అనంతరం ఉగాది పంచాంగాన్ని అందరికీ చదివి వినిపించగా, ఈ సంవత్సరం అంతా ప్రజలకు మంచే జరగనుందని, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండుతాయి అని తెలిపారు. అనంతరం పూజల హరికృష్ణ మాట్లాడుతూ ఉగాది పండుగ ప్రజలందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నూతన ఉత్తేజంతో ముందుకు సాగాలని కోరారు. తమ ప్రభుత్వం పేదలకు లబ్ధి చేకూర్చడమే లక్ష్యంగా ఒకటవ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రేషన్ కార్డులు కలిగి ఉన్న పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయనున్నామని తెలిపారు. పేదలకు అండగా నిలవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం అని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గంప మహేందర్ రావు, జీవన్ రెడ్డి, కాలీముద్దీన్, బొమ్మల యాదగిరి, దాస అంజన్న, డీసీసీ మహిళా అధ్యక్షులు ముద్దం లక్ష్మి, యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పూజల గోపికృష్ణ అర్బన్ మండల అధ్యక్షులు బిక్షపతి, కొత్త మహిపాల్ రెడ్డి, ఎర్ర మహేందర్, చెంది శ్రీనివాస్ ముదిరాజ్,భైరి సాయి, ఆలయ చైర్మన్ కరుణాకర్ భాగన్న, జనార్ధన్ రెడ్డి చిరంజీవి, కుమార స్వామి, మనోహర్ రెడ్డి, ఉప్పెరెట్ల సంతోష, బండి శివ, రమేష్, శ్రీకాంత్, పవన్, ప్రతాప్, వంశీ, నవీన్ ముదిరాజ్, లత రెడ్డి, రజని, సన తదితరులు పాల్గొన్నారు.

## మన్ కీ బాత్ ప్రసారాన్ని వీక్షించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ''మన్ కీ బాత్'' కార్యక్రమం నిజామాబాదు అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిజెపి నేతలతో కలసి ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యానారాయణ వీక్షించారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ తెలంగాణలోని ఆదిలాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు అక్కాచెల్లెల్ల యొక్క అద్భుత ప్రయత్నాన్ని ప్రస్తావించారు. ఈ ఇద్దరు సోదరీమణులు మహువ (ఇప్ప) పువ్వును ఉపయోగించి రుచికరమైన ఆహార పదార్థాలు, స్వీట్లు తయారు చేస్తున్నారు. ఆదివాసీ సంప్రదాయాన్ని ఆధునికతతో మేళవించి, ఈ సాంప్రదాయ పుష్పానికి కొత్త ఉపయోగాలను కనుగొంటున్నారు. వారి ప్రయత్నం మూలంగా మహువ పువ్వుకు కొత్త మార్కెట్ అవకాశాలు పెరుగుతున్నాయి. ఇది ఆదివాసీ సముదాయాలకు ఆర్థికంగా అభివృద్ధి చెందే దిశగా గొప్ప మార్గాన్ని సూచిస్తుంది. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, మండల అధ్యక్షులు, తాజ మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సినిక్ వార్షికోత్సవ వేడుకలు



- అద్భుత కళా ప్రదర్శనకు నిదర్శనంగా నిలిచిన అల్ఫోర్స్ లిటిల్ నేషనల్ స్కూల్

**చట్టం ఆర్మూర్:** విద్యార్థులకు విజయం పట్ల ఆసక్తి పెంచాలనీ, పలు సామాజిక విషయాలను సమగ్రంగా తెలియజేయడం ద్వారా వారిలో చైతన్యం వస్తుందని, సమాజంలో తగిన గుర్తింపు వస్తుందని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ శనివారం రోజు రాత్రి విద్యార్థుల కేరింతల మధ్య అట్టహాసంగా సినిక్, పేరుతో నిర్వహించిన అల్ఫోర్స్ లిటిల్ నేషనల్ స్కూల్ పాఠశాల ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను ఎప్పటికప్పుడు సాదన చేస్తూ, సమయాన్ని వృధా చేయకుండా విజేతలుగా ఉండాలని ఆకాంక్షించారు. వార్షిక ప్రణాళికలో భాగంగా నిర్వహించినటువంటి పలు పోటీ పరీక్షలలో, క్రీడా పోటీలలో అద్భుత ప్రదర్శన కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మోస్రా సాకార సొసైటీలో వరి కాంట ప్రారంభోత్సవం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల కేంద్రంలో ఆదివారం ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేసిన వరి కాంటాను సహకార సొసైటీ చైర్మన్ గుత్ప జగన్మోహన్ రెడ్డి,వర్ని ఏఎంసి వైస్ చైర్మన్ కొత్తిమీరకర్ లక్ష్మణ్ కలిసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వము ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రంలోనే రైతులు తమ యొక్క వడ్లను అమ్ముకొని లాభం పొందాలన్నారు. దళారులకు అమ్మి మోసపోవద్దని గుర్తు చేశారు. A గ్రేడ్ వడ్లకు 2320, B గ్రేడ్ వడ్లకు 2300 ఎం ఎస్ పి ధర ప్రభుత్వం నిర్ణయించిందని తెలియజేశారు. ఈ వరి కొనుగోలు కాంట ప్రారంభోత్సవంలో సొసైటీ చైర్మన్ తో పాటు వైస్ చైర్మన్ లక్ష్మణ్, సొసైటీ డైరెక్టర్లు పెద్దం గారి నాగిరెడ్డి, టీ. నర్సారెడ్డి, సాయినాథ్ రెడ్డి, మల్లారం లక్ష్మణ్, ఏ. నరసయ్య, సెక్రటరీ శంకర్ గౌడ్, స్థానిక కాంగ్రెస్ నాయకుడు కొత్తిమిర్కర్ అశోక్, విడీసీ చైర్మన్ బిల్లపోతారెడ్డి, గ్రామంలోని రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## గోవూర్ లో చలివేంద్రం ప్రారంభం




**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని గోవూర్ గ్రామంలో ఆదివారం గోవూర్ గ్రామానికి చెందిన చత్రపతి శివాజీ నగర్ యూత్ సభ్యులు గోవుర్ బస్టాండ్ లో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా యూత్ సభ్యులు మాట్లాడుతూ ఈ చలివేంద్రం మూడు సంవత్సరాల నుండి నడుపుతున్నట్లు తెలియజేశారు. ఈ చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమంలో స్థానిక సొసైటీ చైర్మన్ పుట్టం గారి సుధాకర్ రెడ్డి, స్థానిక మాజీ సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, చత్రపతి శివాజీ నగర్ యూత్ సభ్యులు, ఎస్. అబ్బయ్య,పి. శ్రీనివాసరెడ్డి,కే. సాయిలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గోవూర్ లో వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చట్టం న్యూస్ మోస్రా :** నిజామాబాద్ జిల్లా మోస్రా మండల పరిధిలోని గోవుర్ గ్రామంలో ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన రబీ సీజన్ వడ్లకాండను వర్ని ఏఎంసీ చైర్మన్ కుల్కర్ని సురేష్ బాబ, వైస్ చైర్మన్ కొత్తి మిర్కర్ లక్ష్మణ్, సొసైటీ చైర్మన్ పొట్టం గారి సుధాకర్ రెడ్డి గ్రామ రైతులతో కలిసి వేదమంత్రాలతో పూజ చేసి వడ్ల కాంటను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లాలోని బాన్సువాడ నియోజకవర్గం అన్ని మండల కేంద్రాలలో రైతులు వరి పండించడంలో మొదటి స్థానంలో ఉన్నారని గుర్తు చేశారు. రైతులు పండించిన వరి పంటను ప్రభుత్వం ఏర్పాటు వరి కేంద్రాల దగ్గరనే అమ్ముకోవాలని సూచించారు. దళారులకు అమ్మి మోసపోవద్దని గుర్తు చేశారు A గ్రేడ్ వడ్లకు రూ2320,B గ్రేడ్ వడ్లకు 2300 గాను,ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ సర్పంచ్ కట్కూరి నరేందర్ రెడ్డి, సొసైటీ డైరెక్టర్లు మోస్రా గంగారెడ్డి, పోతరాజు లక్ష్మీనారాయణ, ఒంటరి పోతా రెడ్డి ,స్థానిక నాయకుడు అనిల్ యాదవ్, సొసైటీ సెక్రటరీ శేఖర్, గ్రామంలోని రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## నీరుపేదా కుటుంబానికి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత



**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** సీఎం సహాయనిది నుండి అందించే ఆర్థిక సహాయం నిరుపేద కుటుంబాలాకు వరం లాంటిదని చిన్నకోడూరు మండల అధ్యక్షులు మీసం మహేందర్ యాదవ్ అన్నారు ఈ సందర్భంగా చిన్నకోడూరు మండలంలోని కమ్మర్లపల్లి గ్రామానికి చెందిన బైకెన్ లచ్చవ్వ కు సీఎం సహాయనిది చెక్కును అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేద కుటుంబలు అభివృద్ధి చెందుతాయానీ కాంగ్రెస్ పార్టీ తోనే సామాజిక న్యాయం సాధ్యమన్నారు. ఈ కార్యక్రమం లో మండల ఉప అధ్యక్షులు సందబోయిన పర్శరాం, ఎస్ సి సెల్ జిల్లా కన్వీనర్ పొన్నాల రాజేష్, మండల కన్వీనర్ కొమ్ము ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల ఉప అధ్యక్షులు ఉడుత ప్రశాంత్, యూత్ కాంగ్రెస్ మండల మాజీ అధ్యక్షులు ఉడుత జయంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ బత్తిని గణేష్ నాయకులు నముండ్ల వినోద్, జక్కుల నాగరాజు, కాల్వ జగన్ తదితరులు పాల్గొన్నారు

## భూమి పూజ చేసి దుక్కిదున్నిన రైతన్నలు



**చట్టం, ముధోల్:** నిర్మల్ జిల్లా ముధోల్ మండల కేంద్రమైన ముధోల్ తో పాటు ఆయా గ్రామాల్లో ఆదివారం ఉగాది పండగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఉగాది పండుగ వేడుకలు వాస్తవానికి మహారాష్ట్ర సాంప్రదాయ పద్ధతులతో నూతన దోతి తెల్లటి చోక్క వస్త్రాలను ధరించి సనాతన హిందూ ధర్మ సాంప్రదాయ పద్ధతిలో వేకువ జామున తమ పంట పొలంలోకి వెళ్లి అక్కడ కార్డుల తో ముందుగా దున్ని తర్వాత పనిముట్లను ప్రత్యేక పూజలు చేపట్టి అనంతరం అంబలి తాగి భోజనం అరగిస్తారు దీనితో శోభ్యామానంగా తమ ఇంటిపై గుడిపాడవ సింహాన్ని కూడా కడతారు తెల్లవారుజామునే రైతులు తమ పంట పొలాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేసి తొలి దుక్కి దున్ని వ్యవసాయ పనులకు శ్రీకారం చుట్టారు. వర్షాలు బాగా పడి పంటలు పుష్కలంగా పండలని మొక్కులు మొక్కుకున్నారు. అనంతరం పంట పొలాల్లో కుటుంబ సభ్యులతో కలిసి సహ పంక్తి భోజలను చేశారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
సోమవారం
31.03.2025


# పిల్లల్లో పుస్తక పఠనం పై ఆశక్తి పెంచండి

- **ఏప్రిల్ 2,అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవం సందర్భంగా...**
- **"పిల్లలకు కానుకగా పుస్తకాలు ఇవ్వండి"**



"నేటి బాలలే రేపటి పౌరులు" కాబట్టి నేటి బాలలు అన్ని రంగాల్లో అంటే "శారీరకంగా, మానసికంగా" అభివృద్ధి చెందేలా చూడాల్సిన బాధ్యత మనదే.నేటి చిన్నారి బాలలకు చదువుతో పాటు ఆటపాటలపై మరియు "పుస్తక పఠనం" పై ప్రత్యేక ఇష్టం కలిగేలా తయారు చేయవల్సిన భాధ్యత మన మీద ఉంది.ఆటలు శారీరక వికాసాన్ని , పుస్తకాలు చదవడం వారిలో ఉన్న "సృజనాత్మకత"ను వెలికి తీయడానికి ఉపయోగ పడతాయి. పుస్తక పఠనం చేయగల పిల్లలు చదువులో కూడా ముందుంటారనీ అందరికీ తెలిసిందే. అందుకోసం బాలల సాహిత్యాన్ని చదవడానికి ప్రోత్సహించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పిల్లల్లో పుస్తకాలు చదివే అలవాటును ప్రోత్స హించడంలో భాగంగా ప్రతి సంవత్సరం "ఏప్రిల్ 2వ" తేదీన "అంతర్జాతీయ బాలల పుస్తక దినోత్సవాన్ని" జరుపుకుంటారు. డెన్మార్క్ కు చెందిన ప్రఖ్యాత బాల సాహిత్య రచయిత 'హాన్స్ క్రిస్టియన్ అండర్సన్' జయంతి సందర్భంగా ఈ ఉత్సవాన్ని జరుపుకుంటున్నారు. ప్రపంచవ్యాప్తంగా పిల్లలను అమితంగా ఆకర్షించిన 'ది లిటిల్ మర్మెయిడ్', 'ది అగ్లీ డక్లింగ్' పుస్తకాలను రాసి పిల్లలకు చాలా ఇష్టమైన వాడిగా మారాడు. "హాన్స్ క్రిస్టియన్ అండర్సన్" పై అభిమానం తో 1967 నుంచి 'ఇంటర్నేషనల్ బోర్డ్ ఆన్ బుక్స్ ఫర్ యంగ్ పీపుల్' అనే స్వచ్ఛంద సంస్థ బాలల పుస్తక దినోత్సవాన్ని నిర్వహిస్తోంది. మొదట స్విట్జర్లాండ్ దేశములో ఈ ఉత్సవం ప్రారంభం అయినప్పటికీ ఇప్పుడు 80కి పైగా దేశాల్లోనిర్వహిస్తున్నారు. మన దేశములో కూడా బాల సాహిత్యం కొరకు పూర్వకాలం నుండి కూడా ప్రత్యేక కథలు ఉన్నట్టు మనం గుర్తించ వచ్చు. అందుకు మంచి ఉదాహరణగా "పంచతంత్రం" చెప్పవచ్చు. నేటి చిన్నారి బాలలకు చదువుతో పాటు ఆటలు, సాహిత్యం చదవడం పై మక్కువ కలిగేలా చూడడం మన భాధ్యత. విద్యా బుద్దులతో,ఆటపాటలతో ఆనందంగా సాగే బాల్యదశ ప్రతి మనిషి జీవితంలో మరపురాని మధుర స్మృతిగా ఉండాలంటే చిన్ననాటి నుండే మంచి అలవాట్లు నేర్పుతూ ఉండాలి.ఆ వయసులో వారికి చాలా బాగా నచ్చేవి "కథలు" మాత్రమే. నేటి పిల్లలలో దేశభక్తి,క్రమశిక్షణ మొదలైన మంచి గుణాలు అలవాటు కావాలంటే వారు బాల సాహిత్యము చదివేలా చూడడం ఎంతైనా అవసరం. చిన్నారులు, బొమ్మలతో కూడిన కథల పుస్తకాలను చదవడానికి ఎక్కువ ఇష్టపడతారు.పుస్తకాలు చదవడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగడమే కాక భాష పరిజ్ఞానం, భాష మీద ఆసక్తి పెరుగుతు ఏకాగ్రతనీ కూడా పెంచుతుంది. మొదట్లో పిల్లలకు ఇష్టమైన, బొమ్మలతో కూడిన పుస్తకాలు చదవటం అలవాటు చేయాలి. బొమ్మలతో కూడిన కథల పుస్తకాలు,పిల్లలు కథలు ఊహించడానికి అనువైన బొమ్మలు ఉన్నవి,అక్షరాలు పెద్దగా మరియు ఆకర్షణీయంగా ఉన్నవి, రంగురంగుల బొమ్మలు గలవి, ఇలా క్రమంగా అన్ని రకాల పుస్తకాలు చూడడం, చదవటం అలవాటయి పోతుంది. చదవడమంటే పేజీలు తిప్పడం కాకుండా, ప్రతిదీ ఊహిస్తూ,అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తారు. దీనివల్ల ఊహాశక్తి పెరగుతుంది. విద్యార్థుల సమగ్ర వికాసానికి పాఠ్యాంశాల బోధనతో పాటు వారి లో ఉన్న సృజనాత్మక నైపుణ్యాలను వెలికితీయడానికి బాల సాహిత్య పఠనాభిరుచి పెంపొందించడానికి ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు కృషి చేయవలసిన అవసరం ఉన్నది. విద్యార్థులు చెడు మార్గంలో పయనించకుండా బాల్యం నుంచే సాహిత్యాభిలాష వారిలో కల్పిస్తే రేపటి తరానికి మంచి చేసిన వారమవుతాము. పిల్లల సృజనాత్మక అంశాలకు సంబంధించి కథలు, కవితలు, పద్యాలు, వ్యాసాలు లాంటి వాటిపై రచనలు చేయిస్తూ ఉండడం కూడా ఒక మంచి ప్రయత్నం. మనం ఎంతగా అభివృద్ధి చెందినా,పుస్తకాలు లేని సమాజాన్ని ఊహించలేం.పుస్తకం "హస్తాభూషణం" కాబట్టి ఎప్పుడూ పిల్లల చేతిలో ఏదో ఒక పుస్తకం ఉండేలా చూద్దాం. ఇప్పుడూ చాలా దిన,వార మాస పత్రికలు వారికొరకు ప్రత్యేక పేజీ కేటాయించడం హర్షణీయం. బాల బాలికల కోసం సాహిత్యాన్ని అందుబాటులో ఉంచితే అది ఉత్తమ సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది.చిన్నారులకు ప్రతి సందర్భం లో "పుస్తకాలను" బహుమతిగా ఇచ్చి, చదివించేలా ప్రోత్సహించాలి.

**గడప రఘుపతిరావు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత. సామాజిక విశ్లేషకులు.**
**raghupatiraog@gmail.com**
**9963499282**

## పత్రికలు నిష్పక్షపాతంగా ఉండాలి: డా. కొమ్ము వెంకన్న బాబు



**చట్టం, షాద్ నగర్ ప్రతినిధి:** దినపత్రికలు, న్యూస్ ఛానళ్లు నిష్పక్షపాతంగా వ్యవహరించి, వాస్తవాలను నిర్భయంగా వెలుగులోకి తేవడంలో ఒక లెజెండ్‌గా నిలవాలని ప్రముఖ సామాజికవేత్త డాక్టర్ కొమ్ము వెంకన్న బాబు అన్నారు.ఆదివారం షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలోని శ్రీ సాయి బాలాజీ వెంచర్ లో తెలంగాణ లెజెండ్ తెలుగు దినపత్రిక & న్యూస్ ఛానల్ కార్యాలయం ప్రారంభోత్సవం ఘనంగా జరిగింది.
ఈ కార్యక్రమానికి డా. వెంకన్న బాబు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా, నూతన పత్రికా కార్యాలయాన్ని ప్రారంభించిన ఆయన, పత్రికా సంపాదకుడు మల్దే శ్రీశైలం, నెట్‌వర్క్ ఇన్‌చార్జ్ నవీన్ కుమార్ లను అభినందించి, వారికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు అందె బాబయ్య, జడ్చర్ల టీఆర్ఎస్ యువనాయకుడు అభిమన్యు రెడ్డి, సీనియర్ జర్నలిస్ట్ పాశం యాదగిరి, రాజాపూర్ జర్నలిస్ట్ సంఘ నాయకుడు మల్దే మహేష్, ఎల్ హెచ్ పి ఎస్ నాయకుడు శీను నాయక్, లక్ష్మణ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్ విందు: ఎమ్మెల్యే మదన్ మోహన్




**చట్టం ఎల్లారెడ్డి:** పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే మదన్ మోహన్ అన్నారు. ఆదివారం ఎల్లారెడ్డి పట్టణంలోని మసీదు వద్ద ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ఎమ్మెల్యే మదన్ మోహన్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ముందస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విరమింప చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు, రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం మత పెద్దలు, మైనారిటీ సోదరులు పాల్గొన్నారు

## సనాతన ధర్మాన్ని, సంప్రదాయాలను కాపాడటంలో ప్రతి ఒక్కరూ ముందుండాలి : అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్




**చట్టం నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ నగరంలోని బస్వా గార్డెన్ లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ ఇందూరు నగర శాఖ వారు నిర్వహించిన ఉగాది మహోత్సవ కార్యక్రమంతో పాటు ఆర్య వైశ్య సంఘం పట్టణ, నాందేవ్ వాడ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉగాది పంచాంగ శ్రవణ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ గుప్త హాజరయ్యారు. ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ సనాతన ధర్మాన్ని, సంప్రదాయాలను కాపాడటంలో ప్రతిఒక్కరు ముందుండాలని అన్నారు. యుగానికి ఆరంభం పలికిన రోజు ఉగాది అని, చైత్ర శుక్లపక్ష పాడ్య మినాడు మనం ఉగాదిని జరుపుకుంటాము అని అన్నారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని షడ్రుచులతో కూడిన ఉగాది పచ్చడి తయారు చేసుకొని సేవిస్తారని, జీవితం అంటేనే సుఖ దుఃఖాల కలయిక అని, అలాగే నేటినుండే కొత్త సంవత్సర పంచాంగం కూడా మొదలవుతుందని తెలిపారు. ఈ సంవత్సరమంతా వ్యాపార అభివృద్ధిలో, అష్టఐశ్వర్యాలు, సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ముఖ్యంగా రైతన్నలు పాడి పంటలతో సకాలంలో వర్షాలతో అధిక పంటలు పండించాలని ఆకాంక్షించారు. ప్రజలందరికి శ్రీ విశ్వావసునామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమలలో ఆర్ఎస్ఎస్ సభ్యులు, హిందూ బంధువులు, ఆర్య వైశ్యలు తదితరులు పాల్గొన్నారు.

## భర్మ స్వామి దేవాలయాన్ని సందర్శించిన వాల్దాస్ రాధ మల్లేష్ గౌడ్



**చట్టం, శివ్వంపేట :** మెదక్ జిల్లా శివ్వంపేట మండలంలోని పిలుట్ల గ్రామంలో "శ్రీ భర్మ స్వామి" జాతర ఉత్సవాలలో భారతీయ జనతా పార్టీ మెదక్ జిల్లా అధ్యక్షులు వాల్దాస్ రాధ మల్లేష్‌గౌడ్, శివ్వంపేట మండల అధ్యక్షులు పెద్దపులి రవి , బీజేపీ యువ నాయకులు అశోక్ సాదుల, నర్సాపూర్ పట్టణ ప్రధాన కార్యదర్శి కోదండ రాంరెడ్డి, పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు. అనంతరం మల్లేష్ గౌడ్, మాట్లాడుతూ శివ్వంపేట మండల ప్రజలకు "శ్రీ విశ్వావసు నామ "సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గుల్లయ్యగారి సుదర్శన్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు బొంది శ్రీనివాస్ గౌడ్, నాయకులు శ్రీధర్ గౌడ్, కిషోర్ రెడ్డి, అంజి, రవి, శ్రీనివాస్, వెంకటేష్, ఆలయ కమిటీ చైర్మన్, మాజీ చైర్మన్, కమిటీ సభ్యులు, మరియు శివ్వంపేట మండల, పిల్లుట్ల గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కుక్కలగుట్ట జాతర



**చట్టం ఆర్మూర్:** ఆర్మూర్ మున్సిపల్ పట్టణ కేంద్రంలోని పెర్కిట్లో గల కుక్కల గుట్ట శ్రీ వెంకటేశ్వర స్వామి మందిరం ప్రాంగణంలో ఉగాది పర్వదినం సందర్భంగా జాతర ఉత్సవాలు పెర్కిట్ విడిసి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పేర్కిట్ లోని గడి నుండి రథం పై వెంకటేశ్వర స్వామి ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా బయలుదేరి కుక్కల గుట్ట వరకు చేరుకొని. గుట్ట చుట్టూ రథం ప్రదక్షిణలు నిర్వహించి. భక్తులకు తీర్థ ప్రసాదాలు భగవంతుని ఆశీర్వాదాలు అందజేశారు. భక్తులు మంగళ హారతులతో రథానికి ఘనంగా స్వాగతం పలికారు. రథం ముందు కొబ్బరికాయలు కొట్టుతూ భక్తులు వారి యొక్క మొక్కలను చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో జాతర ఉత్సవాలు ఘనంగా ఏర్పాటు చేశారు. తినుబండారాలు, చిన్నపిల్లలకు ఆట వస్తువుల దుకాణాలు, ఏర్పాటు చేశారు. ఆర్మూర్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ సిఐ పి.సత్యనారాయణ గౌడ్ ఆధ్వర్యంలో రథం వెంట, ఆలయ ప్రాంగణంలో భారీ పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. ఈ బందోబస్తులో ఎస్సైలు ఇంద్రకరణ్ రెడ్డి, మహేష్, ట్రైయిన్ ఎస్సై కిరణ్ పాల్, పోలీసులు పాల్గొన్నారు.

## వేద భారతి పీఠంపై అసెంబ్లీలో గళం ఎత్తిన ఎమ్మెల్యే

- **ముధోల్ ఎమ్మెల్యే చిత్రపటానికి పాలాభిషేకం**
- **వేద భారతి పీఠం సభ్యులు**




**చట్టం, బాసర :** నిర్మల్ జిల్లా బాసర పుణ్య క్షేత్రంలోని గోదావరి ఘాట్ నందు శ్రీ వేద భారతీ పీఠం వ్యవస్థాపకులైన శ్రీశ్రీశ్రీ వేద విద్యా నందగిరి స్వాములవారి ఆధ్వర్యంలో గంగా హారతి ప్రారంభించి నేటికి 2700వ రోజు_ప్రతీ రోజు సాయంత్రం 500గంటల నుండి 700గంటల వరకు రుద్రాభిషేకంహోమంహనుమాన్ చాలీసా పారాయణం గోదావరి మహాహారతి నిర్వహిస్తారు. చతుర్దశ భువన హారతులలో బాగంగా ఋషి కుమారులు మరియు ఋషి కన్యలచే ఏకహారతి, పంచహారతి, గుగ్గిలహారతి, నక్షత్రహారతి, నాగహారతి, కుంభ హారతి, వస్త్రం, గంగా హారతులు, వేదోక్త మంత్రపుష్పం మరియు వింజామర సేవ చేశారు ఇట్టి పుణ్య కార్యక్రమంలో భక్తులు పాల్గొని శ్రీ మహాలక్ష్మి శ్రీ మహాకాళి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవార్ల అనుగ్రహంతో పాటు గోదావరి మాత వేదమాత కృపకు పాత్రులు అయ్యారు. ఈ సందర్భంగా ఘాట్ వద్ద నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ గారు తమ వాని అసెంబ్లీ సాక్షిగా వేద భారతి పీఠం గురించి ప్రభుత్వానికి తెలియపరచడంతో కృతజ్ఞతగా వేద భారతి పీఠం ఆధ్వర్యంలో ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పాలాభిషేకం నిర్వహించారు.

## మంచు కొండల్లో సిద్దిపేట అన్న ప్రసాదం...



- **కేదారినాథ్ యాత్రికులకు అన్నదానం చేయడం అభినందనియం...**

**చట్టం సిద్దిపేట ప్రతినిధి :** మానవ సేవయే... మాధవ సేవా..! , అన్ని ధానాల కన్నా గొప్ప దానం అన్నదానం అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట కేదారినాథ్ సేవా సమితి ఆధ్వర్యంలో కేదారినాథ్ లో యాత్రలో ఉండే భక్తులకు మే 2వ తేదీ నుండి ప్రారంభం కానున్న అన్నదానం కార్యక్రమం లో భాగంగా ఆదివారం రోజున సిద్దిపేట క్యాంప్ కార్యాలయం మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు కరపత్రాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా మాట్లాడుతూ సిద్దిపేట అంటే సేవా కార్యక్రమాలను అందిపుచ్చుకున్న ప్రాంతం అని.. దేశంలో చార్ ధామ్ యాత్రలో అమర్ నాథ్, కేదారినాథ్ యాత్రలు ప్రత్యేక మైనవి అని..అలాంటి యాత్రకు వెళ్లే భక్తులకు అక్కడ భోజనం పెట్టె అదృష్టం సిద్దిపేట ప్రజలకు, కేదారినాథ్ సేవ సమితికి కలిగిందన్నారు. అమర్ నాథ్ వెళ్లే యాత్రికులకు, ఇప్పుడు కేదారినాథ్ వెళ్లే భక్తులకు ఇలాంటి సౌకర్యం అంత దూరంలో ఏర్పాటు చేయడం అభినందనియం అని.. సేవ అలాంటి క్షేత్రాలలో భక్తులకు సేవ చేయడం అంటే భగవంతునికి సేవ చేయడం అని..మానవ సేవయే.. మాధవ సేవ అని ఈ సందర్భంగా అన్నారు.. అమర్ నాథ్ సేవ సమితి...కేదారినాథ్ సేవ సమితి సభ్యులు సామాజిక సేవ. ఆధ్యాత్మిక సేవలో భాగస్వామ్యం కావడం సంతోషకరామన్నారు.. మే 2 వ తేదీన కేదార్ నాథ్ లో సిద్దిపేట అన్న ప్రసాదం అక్కడ భక్తులకు అందుబాటులో ఉంటుందన్నారు.. ఈ నేపథ్యంలో ఈ నెల 25 వ తేదీన శరబెశ్వర ఆలయంలో కేదార్ నాథ్ కు అహర పదార్థాల వాహనం ప్రారంభం కానుందన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ

**చట్టం న్యూస్ బాన్సువాడ :** బీర్కూరు మండలం బైరాపురం గ్రామంలో ప్రతి సంవత్సరం నూతన సంవత్సర ఉగాది పురస్కరించుకొని జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉగాది పచ్చడిని గ్రామస్తులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు కులస్తులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భైంసాలో ఇఫ్తార్ విందు



**చట్టం, భైంసా :** నిర్మల్ జిల్లా ముధోని నియోజకవర్గం భైంసా పట్టణంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముధోల్ నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు బోస్లే నారాయణరావు పటేల్ రంజాన్ మాసం శుభ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందును ఇచ్చారు. హిందూ ముస్లిం మతాలకు అతీతంగా అందరూ సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని తపనంతో ప్రత్యేక పండ్లతో ఇఫ్తార్ విందు ఇచ్చి రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నారాయణరావు పటేల్ తో పాటు ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## ఉగాది వేడుకలు జరుపుకున్న మాజీ ఎమ్మెల్యే



**చట్టం భైంసా :** శ్రీ విశ్వావసు నామ సంవత్సర ఉగాది పండుగలో శ్రీ నారాయణ్ రావు పటేల్ భైంసా పట్టణంలోని తమ స్వగృహంలో తెలుగు ఉగాది పండుగను ఘనంగా జరుపుకున్నారు. ముఖ్యంగా మహారాష్ట్ర ప్రాంతం మనకు దగ్గర ఉండడంతో మహారాష్ట్ర పద్ధతిలో హిందూ ధర్మ సాంప్రదాయ దుస్తులతో కట్టుకొని ఇంటివద్ద ఉగాది నామ జిన్నాన్ని కట్టి వాటిని ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ముధో నియోజకవర్గ అన్ని మండలాలు గ్రామ ప్రజలకు పార్టీ ప్రజా ప్రతినిధులు కార్యకర్తలకు పేరుపేరునా ప్రతి ఒక్కరికి గుడిపాడవ ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ముదురు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు బోసులే నారాయణరావు పటేల్ మాట్లాడుతూ ఈ సంవత్సరం సమవృద్ధిగా వర్షాలు కురిసి ముఖ్యంగా ఆరంగాళ్లు రైతులు కష్టపడుతున్న తరుణంలో వారికి వర్షాకాలంలో సమృద్ధిగా వర్షాలు పడి మంచి దిగుబడులు వచ్చి సుఖశాంతులతో ఉండాలని కోరుతూ పశు పక్షి గోదా అన్ని విశ్వప్రాణులు సుఖంగా ఉండాలని కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం అందరికీ మిఠాయిలు తినిపిస్తూ గుడి పడవ ఉగాది పర్వదినాన్ని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## అంగరంగ వైభవంగా ఉగాది ఉత్సవాలు



**చట్టం, ఎల్లారెడ్డి:** దేవునిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా ఉగాది ఉత్సవాలు జరుపుకున్నారు. ఎల్లారెడ్డి పట్టణంలోని నాలుగవ వార్డు దేవునిపల్లి గ్రామంలో ఉగాది పండుగను పురస్కరించుకొని శ్రీ నల్ల పోచమ్మ, ముత్యాల పోచమ్మ, గ్రామ దేవతలకు కొబ్బరికాయలు, పసుపు కుంకుమ, ఏడు రుచుల పచ్చడితో, అమ్మవార్లకు సమర్పించి ఊరంతా కలిసి మొక్కులు తీర్చుకున్నారు. పంటలు బాగా పండాలని, గ్రామ ప్రజలంతా సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవార్లను కొలుచుకున్నారు. పురాతనం నుండి వస్తున్న ఆచారాల ప్రకారం, సాంప్రదాయపద్ధంగా ఆదివారం ఘనంగా ఉగాది ఉత్సవాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, చిన్నారులు గ్రామ ప్రజలు అందరూ కలిసి పాల్గొన్నారు.

## ఉగాది పర్వదినాన ఘనంగా నిర్వహించిన కుస్తీ పోటీలు



**చట్టం రెంజల్ :** రెంజల్ మండలం కళ్యపూర్ గ్రామంలో ఆదివారం ఉగాది పర్వదినన గ్రామ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో కుస్తీల పోటీలను ఘనంగా నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలకు వివిధ గ్రామాల నుండి తోపాటు పొరుగు మహారాష్ట్ర నుండి కుస్తీ వీరులు పోటీలో పాల్గొన్నారు. డప్పు చప్పట్ల, జనల మధ్య వంద రూపాయల కుస్తీతో మొదలుపెట్టి చివరకు 2000 రూపాయల కుస్తీతొ ముగించారు. మహారాష్ట్రకు చెందిన కుస్తీ వీరుడు 2000 రూపాయల కుస్తీని కైవసం చేసుకున్నాడు. కుస్తీ పోటీలను నిర్వహించడానికి సహకరించిన గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, పోలీస్ సిబ్బందికి, గ్రామ అభివృద్ధి కమిటీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గాండ్ల నాగరాజు, ఉపాధ్యక్షులు కిన్నెర మోహన్, కార్యదర్శి గంగోని శంకర్, కోశాధికారి కే.బాలయ్య, జాయింట్ సెక్రటరీ ప్రవీణ్, సలహాదారులు ఎం పోతన్న, సాటి శ్రీనివాస్, మాజీ సర్పంచ్ మైని మోహన్, ఓడ్డెక్క మోహన్, కమిటీ సభ్యులు, మరియు గ్రామ పెద్దలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## కోదండ రామాలయంలో పంచాంగ శ్రావణం

- **హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి**



**చట్టం:** శంకరపట్నం : మానకొండూర్ మండలం కొండపలకల గ్రామంలోని కోదండ రామాలయంలో విశ్వా వసు నామ తెలుగు సంవత్సరం ఉగాది సందర్భంగా ఆలయ అర్చకులు నమిలికొండ రఘురామాచార్యులు ఆధ్వర్యంలో పంచాంగ శ్రవణం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ హాజరయ్యారు. సందర్భంగా అన్ని రాశుల వారి జాతక ఫలాలను చెప్పడమే కాకుండా కవ్వంపల్లి రాశి ఫలాన్ని పంచాంగ ప్రవచకులు వివరించారు. అంతకు ముందు తొలిసారిగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు ఆలయ పూజారులు, ధర్మకర్తలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలు అనంతరం ఎమ్మెల్యేకు పూజారులు ఆశీర్వచనాలు అందజేశారు. ఆలయ ప్రహరీ గోడ నిర్మాణ విషయాన్ని ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా ఆయన సానుకూలంగా స్పందిస్తూ నిధులు మంజూరుకు హామీ ఇచ్చారు. ఈ పంచాంగ శ్రవణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నందగిరి రవీంద్ర చారి, మర్రి ఓదెలు యాదవ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్.ఎస్ ఎల్ ఎన్ గౌడ్, ఒగ్గు దామోదర్, తాళ్లపల్లి సంపత్ కుమార్, నాగిశెట్టి రాజయ్య, గడ్డం మార్కండే య, మాడ తిరుపతి రెడ్డి దూలం దేవేంద్ర, వీరస్వామి తోట శ్రీనివాస్, రాములు, వాల అంజుత్ రావు, ద్యావ శ్రీనివాస్ రెడ్డి, గోపగోని బసవగౌడ్, ముక్కిస రత్నాకర్ రెడ్డి, తిరుమల్ రెడ్డి, నాంపల్లి తిరుపతి, మీస సత్యనారాయణ, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, మదుపు ప్రేమ కుమార్, కొండ్ర సురేష్, తమ్మిశెట్టి రాజేష్,కానిగంటి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న నవీన్ గుప్తా



**చట్టం, శివ్వంపేట :** శివ్వంపేట మండలం మగ్దూంపూర్ గ్రామంలో ముస్లిం సోదరులు ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో శివ్వంపేట మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిమామిడి నవీన్ గుప్తా పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు భవనగారి శ్రీనివాస్, వారాల గణేష్, వంజరి గౌరీ శంకర్,మౌజం సాబ్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఐలేష్, షరీఫ్, ఈసారపు రాజు గౌడ్, శ్రీనివాస్ గౌడ్, యాదగిరి, రాజు, బిక్షపతి, యాదగిరి, షఫీ, కాజా, అలీ, షౌకత్ అలీ, ఇసుబ్ సర్వర్, పాషా, నాగరాజు, వర్రే మహేష్ యాదవ్, వర్రే కార్తీక్ యాదవ్, ఇసు గారి మధు, గౌడి గూడెం ప్రవీణ్, శేషని ఆంజనేయులు, గ్రామ ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.

# స్కానింగ్ సెంటర్ల దోపిడీకి అడ్డుకట్ట వేయండి





రాష్ట్ర వ్యాప్తంగా స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్ లు అమాయక ప్రజలను నిట్ట నిలువునా ముంచుతూ కొట్లాధి రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీ చేస్తూ వున్నారు. మన రాష్ట్రము లోని నగరాలలో, పట్టణాలు, మండలాలలో వీరి అవినీతి కి అడ్డు అదుపు లేదు. వివిధ సీజన్ లలో ప్రజలు ముఖ్యంగా మలేరియా, డెంగీ, టైఫాయిడ్, తీవ్ర అస్వస్థతకు గురికావడంతో పేరు పొందిన జనరల్ మెడిసిన్ యం. డి డాక్టర్ లను ఆశ్రయించడంతో ప్రతీ వైద్యుడు ఆ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలంగా వున్న ప్రైవేట్ ల్యాబులు,కి పంపుతూవున్నారు. ఇదే అదనుగా భావించి నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తూ ఆటు డాక్టర్లకు తమ తమ ల్యాబు ల నుండి కమీషన్ పొందుతూ వున్నారు. పరీక్షలులో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్న కనీసం అయిదు వందల నుండి రెండు వేల రూపాయల మందులు రాస్తూ అటు మెడికల్ షాపులలో ఆదాయాన్ని కూడా పొందుతూ వున్నారు. కోన్ని ల్యాబ్ లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్త కణాలు ప్లేట్ లెట్స్ సంఖ్య తక్కువగా ఉన్నట్లు మరికొన్ని పెద్ద ఆసుపత్రులలో పరీక్షలు చేపిస్తే రక్త కణాలు అధికం గా వున్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తూ వున్నాయి. ఆయా ల్యాబ్ లలో వానిని చూసి నిర్ధారించే పాథాలజీ డాక్టర్లు,మరియు ల్యాబ్ టెక్నీషియన్ లు ప్రామాణికం గా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తూ వున్నారనే ఆరోపణలు విన వస్తూ వున్నాయి. సర్కారు ఆదేశాలను తుంగలో తొక్కి వారు రోగుల్లో భయాన్ని. కల్గిస్తూ అక్రమంగా అందిన కాడికి దోచుకుంటూ వున్నారు.అవసరం లేకున్నా డాక్టర్లు స్కానింగ్ తప్పనిసరని రోగులను కోరుతూ బలవంతంగా చేయిస్తూ వున్నారు. కొందరు వైద్యులు స్కానింగ్,ల్యాబ్ నిర్వాహకులు వైద్యాన్ని వ్యాపారంగా మార్చేశారు. స్వల్పంగా దగ్గు, జలుబు, జ్వరం ఉంటే చాలు అవసరం లేకుండా సొమ్ము చేసుకుంటున్నారు. ఫలితంగా సామాన్యుల జేబు చిల్లు పడుతుంది. అయితే ఇది ఈ దోపిడీ పర్వం పై ప్రజల ఇబ్బందుల పై గతంలో అధికారులుస్కానింగ్ సెంటర్ నిర్వాహకులతో చర్చలు జరిపి తక్కువ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఆ ఆదేశాలనుసైతం తుంగలో తొక్కుతున్నారు. నియమ నిబంధనలనుసైతం పెడచెవినపెడుతూ స్కానింగ్ సెంటర్లు, ల్యాబ్ లను నిర్వహిస్తున్నారు. రాష్ట్రం లోని ప్రముఖ స్కాన్ సెంటర్ లలో, ల్యాబ్ లలో అడ్డగోలు బిల్లులను తీసుకుంటూ ఆర్థిక దోపిడీకి తెగబడుతున్నారు. కనీసం రిసిప్ట్ కూడా ఇవ్వకుండా ముక్కుపిండి మరీ బిల్లులు వసూలు చేస్తున్నారనే ఆరోపణలు వస్తూ వున్నాయి.. కోట్లాది రూపాయలు సంపాదిస్తూ అటు ప్రభుత్వం ఇటు ప్రజలను అధికారులను మోసం చేస్తున్న స్కానింగ్ సెంటర్లపై అధికారుల పర్యవేక్షణ లోపం తూతూ మంత్రంగా కనబడుతుంది. ఇక సంబంధిత అధికార యంత్రాంగం మామూళ్ల మత్తులో అలవాటుపడి ఎవరికీ ఏ మైతే తమకేంటి, తమజేబులు నిండితే చాలుఅన్నట్లుగా వ్యవహరిస్తుండడం అత్యంత దారుణమైన సిగ్గుచేటు చర్యగా ప్రజలు అభివర్ణిస్తున్నారు. తెలుగు రాష్ట్రా లలో అన్ని జిల్లాలలో,పట్టణ కేంద్రాలలో వున్న స్కానింగ్ సెంటర్స్, ప్రైవేట్ ల్యాబ్ లలో జరుగుతూ వున్న ఈ మోసాన్ని ప్రభుత్వము, సంబంధిత అధికారులు దాడులు నిర్వహించి ఈ వ్యాపారంకి అడ్డు కట్ట వేయాల్సిన భాధ్యత ఎంతగానో వుంది.

**కామిడి సతీశ్ రెడ్డి జయశంకర్ భూపాలపల్లి జిల్లా. 9848445134**

## మొలంగూర్ లో ఘనంగా పోచమ్మ బోనాలు



**చట్టం :శంకరపట్నం :** శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలో ఆదివారం చాలా నిష్టతో భక్తి శ్రద్ధలతో పోచమ్మ బోనాలను అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటి నుండి మహిళలు బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుళ్ళు,డీజే పాటలతో శివసత్తుల పూనకాల మధ్య గ్రామంలోని పోచమ్మ తల్లి ఆలయానికి తరలివెల్లి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఉగాది పర్వదినం సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో పోచమ్మ తల్లి దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

## దావత్ ఏ ఇఫ్తార్ విందులో జీఎస్సార్



**చట్టం భూపాలపల్లి ప్రతినిధి :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలం బాగిచ్చిపేట గ్రామంలో,పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు ఆత్మీయత, మత సామరస్యానికి ప్రతీక అని ఎమ్మెల్యే జి ఎస్ ఆర్. రంజాన్ మాసం గ్రామములోని మజీద్ లో ఏర్పాటు చేసిన దావత్ ఏ ఇఫ్తార్ విందులో మండల కాంగ్రెస్ నేతలతో కలిసి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాట్లాడుతూ రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరుల కోసం ఏర్పాటు చేసే ఇఫ్తార్ విందులు మత సామరస్యానికి ప్రతీక. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు. ఈ మజీద్ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారం ఉంటుంది అని చెప్పారు.ఎమ్మెల్యేకు పలువురు ముస్లిం సోదరులు శాలువాలు కప్పి సన్మానం చేశారు. కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఉగాది వేడుకలు



**చట్టం కొల్చారం :** కొల్చారం మండల పరిధిలోని గ్రామాలలో ఉగాది పండుగను ప్రజలు షడ్రుచులతో ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఆయా గ్రామాలలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేద బ్రాహ్మణులు పంచాంగ శ్రవణం చదివి వినిపించారు. గృహాల్లో పచ్చడి సేవించి ఒకరికి ఒకరు పచ్చడి వితరణ చేసి ఉగాది శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

## రాష్ట్ర స్థాయి ఉగాది పురస్కారము అందుకున్న కామిడి



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** సామాజిక సేవా రంగముతో పాటు వ్యాసకర్తగా రక్త దాతగా విబిన్న రంగాలలో రాణిస్తున్న ప్రభుత్వ టీచర్ కామిడి సతీష్ రెడ్డికి ఉగాది పర్వ దిన సందర్భంగా వివేకానంద సేవా సమితి భూపాలపల్లి లోని పుష్ప గ్రాండ్ లో జరిగిన రాష్ట్ర స్థాయి ఉగాది అవార్డుల ప్రదాన కార్యక్రమంలో చిట్యాల్ మండలం జడల్ పేట గ్రామానికి చెందిన కామిడి సతీష్ రెడ్డి ని భూపాల్ పల్లి శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ప్రముఖ సినీ హాస్య నటులు డి ఎస్ నంద న్ స్ ఆర్ విద్యాసంస్థల అధినేత ఎన్ సంపత్ రావు సిరికొండ తిరుపతి రావు వివేకానంద సేవా సమితి అధ్య క్షులు కొలుగూరి సంజీవ రావు తదితరులు ఘనంగ్ సన్మానించి అవార్డు ప్రధానం చేసారు సతీష్ రెడ్డి మహా ముత్తారం మండలం ములుగు పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ గా చేస్తున్నారు సతీష్ రెడ్డి రాష్ట్ర స్థాయి అవార్డు అందుకోవడము పట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## పాకాల శ్రీనివాస్ రెడ్డి కి ఘనసన్మానం



**చట్టం, భూపాలపల్లి ప్రతినిధి :** ఉగాది పండుగ రోజు జయశంకర్ జిల్లా కేంద్రంలో శ్రీ వివేకానంద సేవా సమితి ఆధ్వర్యంలో శ్రీ విశ్వాస నామ సంవత్సర ఉగాది రాష్ట్రస్థాయి కవి సమ్మేళనంలో ఉత్తమ కవిత గానం పురస్కారం కవి రచయిత, జెడ్ పి హెచ్ ఎస్, సుందరాజపేట ఎస్ ఏబి ఐ ఒ సైనిస్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పాకాల శ్రీనివాసరెడ్డి స్థానిక శాసన సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు, విలేజ్ షో యూట్యూబ్ ఫేమస్ సినీ నటులు ఆర్ఎస్ నంద షీల్డు ప్రశంసా పత్రం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహీత మాట్లాడుతూ సాహిత్య కవి, కళాకారులను ప్రోత్సహిస్తున్న శ్రీవివేకానంద సేవ సమితి స్థాపకులు కొలుగూరి సంజీవరావు గధన్యవాదాలు తెలియజేశారు. ఇట్టి కార్యక్రమంలో న్ స్ ఆర్ విద్యాసంస్థలు చైర్మెన్ నాయినేని సంపత్ సొసైటీ అధ్యక్షులు సిరికొండ తిరుపతి రావు, తెలంగాణ రచయితల సంఘం రాష్ట్రా అధ్యక్షులు కామిడి సతీష్ రెడ్డి, సినీనటులు బ్రహ్మం రాజేశ్వరరావు, దావివిధ కవులు కళాకారులు తదితరులు ప్రేక్షకులు పాల్గొన్నారు.

## బాసర ఆలయంలో ఉగాది సంబరాలు



**చట్టం, బాసర :** భారతదేశంలో పవిత్ర పుణ్యక్షేత్రమైన చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో శ్రీ విశ్వనామా గుడి పడవ ఉగాది పండుగ శుభ సందర్భంగా ప్రతి సంవత్సరం చేపట్టే పంచాంగ శ్రవణం ఆదివారం బాసర ఆలయంలో వేద పండితులు సుధీర్ బాబా పంచాంగ శ్రావణం చదువుతూ అంతకుముందు వేదమంత్రాలు మధ్య అమ్మవారి ఉత్సవ విగ్రహానికి ప్రత్యేక పూజలు జరిపి అనంతరం వారు మాట్లాడుతూ భక్తులను ఉద్దేశించి ఈ సంవత్సరం రైతాంగానికి మంచి రోజులు ఉన్నాయని సమృద్ధిగా వర్షాలు కురిసి ఆరంగాలు కష్టపడి రైతులు సుఖశాంతులతో ఉంటారని వారికి పాడిపంట కోసం సమృద్ధిగా వర్షాలు కురుస్తాయని మంచి దిగుబడి వస్తుందని అదేవిధంగా అందరి సుఖశాంతుల కోసం ఆ దేవుడే కాపాడతారని నూతన తెలుగు సంవత్సర ఉగాది పర్వదిన పండుగ శుభ సందర్భంగా పాల్గొన్న భక్తులకు ప్రతి ఒక్కరికి బాసర ఆలయ వైదిక బృందం అధికారుల ఆదేశాల మేరకు అందరికీ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

## కౌఠ(బి)లో వ్యవసాయ పనులకు శ్రీకారం



**చట్టం, బోథ్ :** బోథ్ మండలంలోని కౌఠ గ్రామంలో ఉగాది పండుగ సంబరాలను ఆదివారం సాయంత్రం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. గ్రామస్తులంతా కలిసి మొదటగా ఉగాది రోజు ఉదయం భూమాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి. అనంతరం సాయంత్రం వారి పొలాలకు వెళ్ళి అరక కట్టి వ్యవసాయ పనులను ప్రారంభించడం అనవయితీగా వస్తుందని రైతులు అన్నారు.

## జిల్లా సేవాదళ్ అధ్యక్షులు నాయిని సురేష్ కు సన్మానం



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలో గల జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో కాంగ్రెస్ పార్టీ సేవాదళ్ జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షులు గా నియమితులైన నాయిని సురేష్ ని శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కోరుట్ల పట్టణ మండల కాంగ్రెస్ పార్టీ నేతలు అనంతరం జిల్లా సేవాదళ్ నూతన అధ్యక్షునిగా నియమితులైన నాయిని సురేష్ మాట్లాడుతూ తన నియమకానికి సహకరించిన కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం, లకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు తోపాటు కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ గౌడ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొంతం రాజం కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల ముఖ్య నాయకులు వివిధ హోదాల పాదాధికారులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## గ్రూప్ 1 ర్యాంకుల ఫలితాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ భార్య ప్రతిభ




**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** టీజీపీఎస్సీ నేడు విడుదల చేసిన గ్రూప్I పరీక్ష జనరల్ ర్యాంకింగ్ లో నిర్మల్ స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ భార్య బరీరా ఫరీద్, రాష్ట్రస్థాయిలో 68 వ ర్యాంకును (బిసి ఈ కేటగిరీలో మొదటి ర్యాంకు) సాధించి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. కాగా బరీరా ఫరీద్ ఉస్మానియా యూనివర్సిటీ హైదరాబాద్ నుంచి డాక్టర్ ఆఫ్ ఫార్మసీ డిగ్రీని పూర్తి చేశారు. సివిల్ సర్వీసెస్ కు సన్నద్ధమవుతున్నా ఫరీద్ 2022 లో సివిల్స్ లో ఇంటర్వ్యూ వరకు వెళ్ళింది. హైదరాబాద్ కు చెందిన షేక్ ఫరీరుద్దీన్, షమీన్ ఉన్నిసా ల కూతురు బరీరా ఫరీద్. బరీరా ఫరీద్ తండ్రి భారత వాయుసేనలో రిటైర్డ్ ఉద్యోగి. ఏడుగురు సంతానంలో బరీర ఫరీద్ అందరిలో చిన్నది. గ్రూప్ I ర్యాంకింగ్స్ ఫలితాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచినందుకు బరీర ఫరీద్ కు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, కుటుంబ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## మత్తడి పోచమ్మ ఆలయం వద్ద ఘనంగా ఎడ్లబండ్ల ప్రదర్శన



**చట్టం న్యూస్ లింగంపేట్ :** లింగంపేట మండల సమీపంలోని పెద్ద వాగు దగ్గర గల ఆదిపరాశక్తి మత్తడి పోచమ్మ ఆలయం వద్ద ఆదివారం ఎడ్ల బండ్ల ప్రదర్శనను ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని మూడు రోజులపాటు మత్తడి పోచమ్మ జాతర ఉత్సవాలు ప్రతి ఏటా నిర్వహిస్తారు, ఆదివారం మత్తడి పోచమ్మ ఆలయం వద్ద అమ్మవారి దర్శనం కోసం వేలాదిమంది ప్రజలు ఉదయం నుంచే బరులు తీరారు,అమ్మవారి దర్శనం చేసుకోని టెంకాయలు కొట్టి ముక్కులు తీర్చుకున్నారు, పిల్లాపాపలను చల్లగా చూడాలని అమ్మవారిని వేడుకున్నారు ఓడి బియ్యం నైవేద్యం సమర్పించారు సాయంత్రం ఆయా గ్రామాలకు చెందిన భక్తులు అన్ని వర్గాల ప్రజలు కుల సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారి మొక్కులు తీర్చుకోవడానికి ఎడ్లబండ్లను అలంకరించి ఆలయం చుట్టూ ఐదుసార్లు ప్రదర్శన నిర్వహించారు డప్పు సప్పుడ్లతో ఎడ్ల బండ్ల ప్రదర్శన నిర్వహించారు. దూర ప్రాంతాలతో పాటు ఇతర జిల్లాలకు చెందిన భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు భక్తుల సౌకర్యార్థం తాగునీటి వసతి త పాటు రాత్రి వేళ విద్యుత్ సౌకర్యం లింగంపేట్ నుండి అమ్మవారి ఆలయం వరకు రోడ్డు ఇరువైపులా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. వేలాదిమంది భక్తులతో మత్తడి పోచమ్మ జాతర భక్తులతో కిటకిటడుతుంది. ఆలయ వద్ద శివసత్తుల పూనకాలతో మార్మోగింది. ఎలాంటి అవాఛనీయ సంఘటనలు జరగకుండా లింగంపేట ఏఎస్ఐ ప్రకాష్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పోల్కంపేటలో పంచాంగ శ్రవణం



**చట్టం లింగంపేట్ :** లింగంపేట్ మండలంలోని పోల్కంపేట గ్రామంలో ఆదివారం ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామంలోని హరిహర గోపాలస్వామి దేవాలయంలో కార్యక్రమంలో భాగంగా ఆలయ పూజారి చత్రం త్రివిక్రమాచారి శ్రీ విశ్వవసు నామ సంవత్సరం సంబంధించిన పంచాంగ శ్రవణాన్ని వినిపించారు ఈ సంవత్సరము 12 రాషుల వారికీ రాశి ఫలల ఆధారంగా ఆదాయ వ్యయాలను తెలిపారు, అలాగే ఈసంవత్సరం వర్షాలు ఎలా కురుస్తాయి, ఏ మాసంలో ఎక్కువ వర్షాలు కురుస్తాయి, గ్రహణలు ఉన్నాయ, తదితర అంశాలను ఆయన చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్ రెడ్డి, మాజీ ఏఎంసీ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ ఛత్రం రామానుజాచారి, మాజీ నీటిపారుదల కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి, రైతులు సుభాన్ రెడ్డి భీమయ్య, సాయిలు,నాగరాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.


## ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ



**చట్టం, ముధోల్ :** విశ్వవాసు నామ సంవత్సర పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం మండల కేంద్రమైన ప్రయాణ ప్రాంగణంలో ముధోల్ ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేశారు. సీఐ మల్లేష్, ఎస్సై సంజీవ్, ముధోల్ మండల నాయకులు ముఖ్య అతిథులుగా వచ్చి ఉగాది పచ్చడి వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఒకరికొకరు తెలుగునామ సంవత్సర ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలుపుకుంటూ పచ్చడి స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరు రుచుల కలయికతో పచ్చడి ఎలా స్వీకరిస్తామో సుఖ, దుఃఖాలు, మంచి చెడుల సందర్భాలలో ఒకరికొకరు అండగా ఉంటూ కలిసిమెలిసి ఉంటూ ఐక్యతను చూపాలని సూచించారు. ఉగాది పండుగ ఏ ఒక్క సమాజానికో సంబందించింది కాదని ప్రకృతి పండుగ పేర్కొన్నారు. ఈ ప్రకృతి పండుగైన నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలు ,సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.పచ్చడి వితరణ కార్యక్రమాన్ని చేసిన ప్రింట్ &ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, శ్రీనివాస్ గౌడ్, దేవోజీ భూమేష్, మాజీ సర్పంచ్ వెంకటాపూర్ రాజేందర్, బీజేపీ మండల అధ్యక్షులు కోరి పోతన్న,నాయకులుతాటేవర్ రమేష్, జీవన్, కిషన్ పటేల్, ప్రేమ్ నాథ్ రెడ్డి, మోహన్ యాదవ్, బత్తినోళ్ళ సాయినాథ్ మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

## కామోల్ లో ప్రారంభమైన శ్రీరామనవమి ఉత్సవాలు

- **రాములవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే**



**చట్టం, భైంసా :** భైంసా మండలంలోని కామోల్ గ్రామంలో సీతారామచంద్రస్వామి ఆలయంలో ఉగాది పర్వదిన వేళ శ్రీరామనవమి వేడుకలు ప్రారంభమయ్యాయి. ఆలయంలో తొమ్మిది రోజులపాటు ప్రత్యేక వేడుకలు జరగనున్నాయి. ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హాజరయ్యారు. గ్రామంలో శోభయాత్రలో పాల్గొని ఆలయాల్లో పూజలు నిర్వహించిన అనంతరం రాములోరికి పట్టు వస్త్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. గ్రామంలో పెద్ద మొత్తంలో భక్తులు శ్రీరామ మాలాధారణ వేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలందరికీ ఎమ్మెల్యే ఉగాది శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

## కష్టకాలంలో హిందువులకు అండగా నిలిచేది హిందూ వాహిని



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలో ఉగాది పర్వదినం వేళ భైంసా లోని శివాజీ చౌరస్తాలో హిందువాహిని ఆధ్వర్యంలో ఉగాది పచ్చడి పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడారు. హిందు వాహిని కార్యకర్తలకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. ప్రతి సంవత్సరం ఆనవాయితీగా ఈ కార్యక్రమాన్ని చేపట్టడం అభినందనీయమన్నారు. సైన్స్ ప్రకారం చలికాలం వెళ్లి వేసవి ప్రారంభమవుతున్న తరుణంలో మన పూర్వీకులు ఉగాది పచ్చడి తాగేవారని, దీని మూలంగా వ్యాధుల ప్రబలకుండా ఉంటాయన్నారు. షడ్రుచుల సమ్మేళనమే ఉగాది పచ్చడి అని అన్ని రకాలుగా ప్రతి మానవుడు తట్టుకోవాలన్నదే దీని ఉద్దేశం అన్నారు. ప్రతి ఒక్కరు ఆనందంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో హిందు వాహిని కార్యకర్తలు, బాధ్యులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## పద్మశాలీల అభివృద్ధికి కృషి చేద్దాం...



**చట్టం:** పద్మశాలీల అభివృద్ధి చేద్దాం సిద్దిపేట లోని శ్రీ మార్కండేయ దేవాలయంలో ఉగాది పర్వదిన సందర్భంగా గణపతి పూజ మహా శివుని అభిషేకం శివపార్వతుల కు ప్రత్యేక పూజలు చేసి సాయంత్రం వేద పండితులు సకినాల కృష్ణమూర్తి పంచాంగ శ్రవణం చేశారు. ఈ సందర్భంగా సంఘం అధ్యక్షులు కాముని రాజేశం మాట్లాడుతూ పద్మశాలీలు వృత్తి వ్యాపారాలలో అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. పద్మశాలి వంశ అభివృద్ధి కొరకు పద్మశాలీలు ఉన్నత స్థాయిలో ఉండడం కోసం సిద్దిపేట జిల్లా పద్మశాలి సంఘం ప్రచార కార్యదర్శి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చేర్యాల మల్లికార్జున్, ఉపాధ్యక్షులు శ్రీహరి, రవితేజ, అంకం రాజేశం, సిరివాది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక
CHATTAM NEWS
@ChattamTV
సోమవారం
31.03.2025



# ప్రతిభకు..పట్టాభిషేకం..! ఆ గ్రామనికి ఆదర్శం

▶ **యువ సూపర్ పోలీస్. డి.ఎస్.పి కరండే.మహేందర్**

**చట్టం నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా బాసర మండల పరిధిలోని కీర్గుల్, గ్రామానికి చెందిన మహేందర్ వీధి నిర్వహణలో సబ్ ఇన్స్పెక్టర్గా పనిచేస్తున్న వారికి ఉగాది పర్వదిన శుభ సందర్భంగా ఆదివారం వెలువడిన 2024 గ్రూప్ 1 పరీక్షల్లో సత్తా చాటాడు నిర్మల్ జిల్లా బాసర మండలం కిర్గుల్ (బి)గ్రామానికి చెందిన కరండే. మహేందర్ డిఎస్పీగా ఎంపిక కావడంతో మండలంలో ని గ్రామాల ప్రజలు ఆయనకు అభినందనలు తెలుపుతున్నారు. కరండే.ఉజ్వల సంజీవ్ దంపతులకు చెందిన కుమారుడు. మహేందర్ చిన్నప్పటినుండి అటు చదువుతోపాటు ఇటు వ్యవసాయాన్ని నమ్ముకునేవాడు. తల్లిదండ్రులు ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదువుతూ కాంపిటీషన్ ఎగ్జామ్ లను రాశారు మొదటగా 2017వ సంవత్సరంలో SGT ఉపాధ్యాయునిగా ఎంపిక కాగా 2020 సంవత్సరంలో సివిల్ ఎస్సైగా ఎంపికై ఉద్యోగం సంపాదించి ఉమ్మడి జిల్లాలోని నేరడిగొండలో ఎస్సైగా విధులు నిర్వహించారు. అనంతరం నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణం పరిధిలోని రుద్రూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించి బదిలీపై ప్రస్తుతం గుడిహత్నూర్ పోలీస్ స్టేషన్ లో ఎస్సైగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పేద కుటుంబమైన చదువుపై ఆసక్తి చూపిస్తూ డాక్టర్ భీంరావు రాంజీ అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకొని వారి స్థితిగతులపై అనేక పుస్తకాలు చదివి ఎటికేలకు మంచి ఉన్నత ఉద్యోగం సాధిస్తానని పట్టుదలతో పట్టు బిగించి డీఎస్పీగా రావడంతో తమ సంతోషం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గ్రామానికి చెందిన తాజా మాజీ గ్రామ సర్పంచ్ కొంద్రు సుధాకర్ రెడ్డి తో పాటు గ్రామ కమిటీ సభ్యులు నేరుగా మహేందర్ ఇంటికి వెళ్లి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించి మిఠాయిలు తినిపించారు అనంతరం మహేందర్ మహనీయులైన చత్రపతి శివాజీ మహారాజ్ అంబేద్కర్ పూలమాలతో సత్కరించి పాదాభివందనం చేశారు వీరే నాకు ఆదర్శ ప్రాయులుగా అని కొనియాడారు.



**మా తల్లిదండ్రులు, గురువులు నేర్పిన పాఠాలే నాకు ఆదర్శం**

మా అమ్మానాన్నల కష్టాన్ని చూసిన నేను వారి కష్టం వృథా కాకుండా నాకు పోలీసు ఉద్యోగం వచ్చినందుకు సంతోషంగా ఉంది. అని మహేందర్ తెలిపారు మున్ముందు మరింత ఉన్నత స్థాయిలో ఎంపిక కావడమే నా లక్ష్యం. యువతకు ఉద్యోగాలు ఇచ్చేందుకు ఎన్నో నోటిఫికేషన్లు ఇస్తున్న ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## జిల్లా బీజేపీ కార్యాలయంలో ఘనంగా ఉగాది పండుగ వేడుకలు

▶ **పాల్గొన్న బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** నిర్మల్ జిల్లా కేంద్రం లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీజేఎల్పి నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు రితేష్ రాథోడ్ ల ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా షడ్రుచులు ఉగాది పచ్చడిని పంపిణీ చేసి, జిల్లా ప్రజలందరూ ఈ ఉగాది పండగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. ప్రజలందరూ సుఖ శాంతులతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆశిస్తూ, ప్రజలందరికీ శ్రీ విశ్వావసు నామ తెలుగు సంవత్సర గుడిపాడవ ఉగాది శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాంనాథ్, పట్టణ అధ్యక్షులు ఆకుల కార్తీక్, సుంకరి సాయి, రాచకొండ సాగర్, బీజేవై ఎం జిల్లా అధ్యక్షులు అర్జున్, విజయ్ తో పాటు జిల్లా, మండల అధ్యక్షులు, బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రంజాన్ పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

▶ **నిర్మల్ బైంసా ఈద్గాలను సందర్శించిన ఎస్పీ**



**చట్టం, నిర్మల్ ప్రతినిధి :** రంజాన్ పండుగ సందర్భంగా జిల్లా ఎస్పీ నిర్మల్ పట్టణంలోని ఈద్గా అదేవిధంగా భైంసా పట్టణంలోని ఈద్గా లను సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈద్గా మరియు మసీదులలో ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దాదాపు 350 మంది సిబ్బందితో బందోబస్తు ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పటిష్ట బందోబస్తు ప్రక్రియ మొదలవుతుందని, సిబ్బంది అందరూ అప్రమత్తమై ఉండాలని తెలిపారు. భద్రత ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ సంబధిత అధికారులకు తగిన సూచనలు చేశారు. ప్రార్థనా సమయంలో ట్రాఫిక్ సమస్యలు లేకుండా చూసుకోవాలన్నారు. వాహనాల కోసం తగినంత పార్కింగ్ ఏరియా ను కూడా ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు, నిర్మల్ పట్టణ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్, భైంసా ఇన్స్పెక్టర్ గోపినాథ్, ఎస్.బి ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు


## ఇఫ్తార్ మత సామరస్యానికి ప్రతికగా నిలుస్తాయి : మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్



**చట్టం రాజన్న సిరిసిల్ల ప్రతినిధి :** వేములవాడ రూరల్ మండలం వట్టెంల గ్రామంలో పవిత్ర రంజాన్ మాసంలో సందర్భంగా ముస్లిం సోదరులకు మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ గౌడ్ ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇఫ్తార్ విందులు పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ఉండే ముస్లిం సోదరులకు ఆత్మీయతను ప్రేమను చాటి చెప్పేలా ఉంటాయని మాట్లాడారు. ఈ సందర్భంగా వేములవాడ రూరల్ ముస్లిం సోదర సోదరీమణులకు ముందాస్తుగా రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గుడిసె శంకర్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్ ,ఎస్సీ సెల్ రూరల్ అధ్యక్షులు నేదురి రమేష్, నాయకులు పొన్నం సత్యం లింగారెడ్డి ,గంగాసాగర్, వినోద్ , ముష్కం, శీను, అబ్బాస్, ముస్లిం మత పెద్దలు సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## రామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ ప్రదేశాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

▶ **ప్రత్యేక పూజలు చేసిన పార్టీ శ్రేణులు...**



**చట్టం రామగుండం :** రామగుండం బి పవర్ హౌస్ రహదారి సమీపంలో ఇటీవల వెలసిన ధనుర్ భాణ రామాంజనేయ స్వామి ఆలయ నిర్మాణ పనులను ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి వెళ్లి పరిశీలించారు. అలాగే ఉగాది పర్వదినం సందర్భంగా కొండపై ఇటీవల బయటపడిన ఆంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. ఇదే స్థలంలో నిర్మాణం జరుగుతున్న 108 అడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ నిర్మాణ పనులను ఆయన పర్యవేక్షించారు. నిర్మాణం చేస్తున్న సదరు కాంట్రాక్టర్ ను కలిసి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రాముని కొండపై గతంలో బయటపడిన ధనుర్ భాణ ఆంజనేయస్వామి చిన్నపాటి విగ్రహం ప్రాంతం లోనే ఈ భారీ విగ్రహానికి శ్రీకారం చుట్టినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. నియోజకవర్గ ప్రజలు ఆధ్యాత్మిక చింతనలో ఉండాలన్నారు. అదేవిధంగా ఆంజనేయస్వామి దయతో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ప్రజల ఆకాంక్ష మేరకు త్వరలోనే భారీ విగ్రహం రాముని గుండాల గుట్టపై రూపుదిద్దుకుంటుందని అన్నారు. ఇది తెలంగాణ ప్రాంతం లోనే ఆంజనేయ స్వామి విగ్రహం మణి మకుటంగా మారుతుందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇచ్చిన రఘువీర్ సింగ్



**చట్టం జూలపల్లి:** జూలపల్లి మండల కేంద్రం లోని జామా మసీదులో పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ , రంజాన్ మాసం సందర్భంగా ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది. తదనంతరం భోజన కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికీ మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి , మైనార్టీ విభాగం రాష్ట్ర నాయకులు అక్బర్ హుస్సేన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... హిందూ ముస్లిం ల ఐక్యతకు చిహ్నంగా ఈ ఇఫ్తార్ విందు ఏర్పాటు చేయడం జరిగిందని, కుల, మత వర్గ భేదాలు లేకుండా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ అన్నదమ్ముల వలె కలిసి ఉండాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని మనందరి పైన ఆ అల్లా దేవుని ఆశీస్సులు ఉండాలని ప్రార్థించడం జరిగింది. తదనంతరం ముస్లిం సోదరులు ఇఫ్తార్ కార్యక్రమాన్ని నిర్వహించిన రఘువీర్ సింగ్ కి కృతజ్ఞతలు తెలియజేస్తూ రఘువీర్ సింగ్ ని, ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించడం జరిగింది .ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నేనున్న స్వచ్ఛంద సంస్థ గ్రామ కో ఆర్డినేటర్లతో పాటు ముస్లిం నాయకులు ఎం డి ఫజలుల్లా, లాల్ మహమ్మద్, నన్నె సాహెబ్, షాబోద్దిన్, అబ్దుల్ రహమాన్, గౌస్ పాషా, సమాద్, తాజోద్దిన్, ఖాసీం, ఫఖీర్, తాహెర్ పాషా, ఇలియాస్ అంకూస్, అసద్, సల్మాన్, అన్వర్, అబ్బుమియా, ఆసిఫ్, పెద్ద ఎత్తున ముస్లిం సోదరులు తదితరులు పాల్గొన్నారు.


## మన్ కి భాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బిజేపి నాయకులు...!



**చట్టం రామగుండం :** జనగామ మండల అధ్యక్షులు గుండబోయిన భూమయ్య ఆధ్వర్యంలో, ఆయన నివాసంలో బీజేపీ నాయకులతో కలిసి ప్రధాని నరేంద్ర మోదీ మన్ కి భాత్ కార్యక్రమాన్ని బిజేపి నాయకులు వీక్షించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా జాతీయ ఎస్.సి మోర్చా నాయకులు ఎస్. కుమార్ మరియు బిజేపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్ కుమార్ మాట్లాడుతూ..... ప్రధానమంత్రి మన్ కి భాత్ ద్వారా దేశ ప్రజలతో నేరుగా మాట్లాడుతూ, వారి అభిప్రాయాలను తెలుసుకుంటూ, దేశ అభివృద్ధికి ప్రజలను భాగస్వామ్యం చేయడం ఎంతో గొప్ప విషయం అని ఆయన అన్నారు.మన్ కి భాత్ ప్రసారాన్ని శ్రద్ధగా వీక్షించి, ప్రధానమంత్రి సందేశాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని ఈ సందర్భంగా బిజేపి రామగుండం ఇన్చార్జి కందుల సంధ్యారాణి ప్రజలకి సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కోడూరి రమేష్ మరియు బిజేపి నాయకులు కొమురవెల్లి విశ్వనాథ్, రాదండి శ్రీనాథ్, గొడుగు సమ్మయ్య, ఇట్కాల శ్రీనివాస్, గుండబోయిన సంతోష్, గుడ్డబోయిన అజయ్, భాష బోయిన సంతోష్, భువనగిరి మోహన్, పృథ్వీరాజ్, గుండబోయిన సంతోష్, అందే రాజ్ కుమార్, మామిడి వీరేశం, బండారి శ్యామ్, సంబోజు సురేష్, ఏంపెల్లి ఉపేందర్, చుక్కలా హరీష్, రేడియం శ్రీనివాస్, గుండబోయిన వెంకటేష్, రాదండి శ్రీకాంత్, గుండబోయిన మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## రణరంగంగా హెచ్సీయూ

**చట్టం,హైదరాబాద్:** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ రణరంగంగా మారింది. వర్సిటీ భూములను కాపాడుకునేందుకు విద్యార్థులు మరోసారి కదం తొక్కారు. ప్రభుత్వం 400 ఎకరాల హెచ్ సీయూ భూమిని వేలం వేయాలని నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగానే ఆదివారం ఆ భూమిలో ఉన్న చెట్లను, రాళ్లను తొలగించేందుకు అధికారులు జేసీబీలతో వెళ్లారు. చెట్లను తొలగిస్తున్న విషయం తెలుసుకున్న హెచ్సీయూ స్టూడెంట్లు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని జేసీబీలను అడ్డుకున్నారు. దీంతో అధికారులకు, విద్యార్థులకు మధ్య వాగ్వాదం పెరిగింది. రెండు మూడు ప్రత్యేక వ్యాన్లలో భారీ సంఖ్యలో పోలీస్ బలగాలు అక్కడికి చేరుకున్నాయి. ఆందోళన చేస్తున్న విద్యార్థులను విచక్షణారహితంగా ఈడ్చిపడేశారు. అమ్మాయిలు అని కూడా చూడకుండా జుట్టు పట్టుకొని మరీ వ్యాన్లలోకి కుక్కారు. పలువురు విద్యార్థులపై లాఠీచార్జీ చేశారని హెచ్సీయూ భూముల పరిరక్షణ కమిటీ ప్రతినిధులు తెలిపారు. వ్యాన్లలో పదుల సంఖ్యలో యూనివర్సిటీ విద్యార్థులను పోలీసులు మాదాపూర్ పోలీస్స్టేషన్కు తరలించి గంటల తరబడి నిర్బంధించారు. పోలీసుల దాడిలో చాలా మంది విద్యార్థుల దుస్తులు చిరిగిపోయాయి. పలువురికి చిన్న చిన్న గాయాలయ్యాయి.



**రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి**

విద్యార్థుల పట్ల పోలీసులు వ్యవహరించిన తీరుపై భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ స్పందించింది. యూనివర్సిటీ భూముల రక్షించేందుకు ప్రయత్నించిన విద్యార్థులను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా బీజేపీ తన ట్వీట్లో ఇలా రాసుకొచ్చింది. "సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై కర్ర విరిచిన కాంగ్రెస్ ప్రభుత్వం... విద్యార్థులు అని కూడా చూడకుండా, కనికరం చూపకుండా పశువులను లాక్కెళ్లినట్టుగా లాక్కెళ్లి రేవంత్ రెడ్డి ప్రభుత్వం విద్యార్థులను నిర్బంధించింది. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఉచిత హామీలను నెరవేర్చడానికి హెచ్సీయూ భూములను అమ్మదలచిన రేవంత్ రెడ్డి సర్కారుకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులను "గుంట నక్కలు"గా వర్ణించిన రేవంత్ రెడ్డి అభ్యంతర వ్యాఖ్యలపై హెచ్సీయూ విద్యార్థులు మండిపడ్డారు. కాంగ్రెస్ సర్కారు తీరుపై, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై ఆందోళనకు దిగారు. రేవంత్ రెడ్డి అహంకారపూరితంగా వ్యాఖ్యలను వెనుకకు తీసుకొని, భేషరతుగా క్షమాపణ చెప్పి, ఆ భూముల అమ్మకాన్ని ఆపాలని విద్యార్థులు డిమాండ్ చేశారు. ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీ ఝులిపించిన పోలీసులు అక్రమంగా నిర్బంధించారు'' అని రాసుకొచ్చింది.

**ఇదేనా కాంగ్రెస్ మోడల్**

పోలీసులు అమాయక విద్యార్థులపై లాఠీచార్జి చేశారు. హాస్టల్ గదులపై దాడి చేశారు, చాలా మందిని వ్యాన్లలోకి లాక్కెళ్లారు. ప్రభుత్వ భూములను అమ్మేసి, లాఠీలతో విద్యార్థులను విచక్షణా రహితంగా చితకబాదడం.. ఇదేనా కాంగ్రెస్ నమూనా? సెంట్రల్ యూనివర్సిటీకి కూడా రక్షణ లేకపోతే భవిష్యత్ తరాలకు మీరు ఏమీ మిగిల్చగలరు? అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేసి, విశ్వవిద్యాలయ భూములను వేలం వేయాలనే ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలి.

## బాసర ఆలయ వేద పండితుడికి ఉగాది పురస్కారం



**చట్టం, బాసర :** చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో వేద పండితుడిగా విధులు నిర్వహిస్తున్న నవీన్ శర్మకు ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని ఆదివారం భాగ్యనగరంలో ఉగాది అందించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం నిర్వహించే ప్రతిష్టాత్మక నూతన సంవత్సర ఉగాది సన్మాన పురస్కారాలలో భాగంగా ఈ సంవత్సరం బాసర శ్రీ జ్ఞాన సరస్వతి ఆలయ ఆస్థాన సామవేద పండితులు. బ్రహ్మశ్రీ కందికోట నవీన్ శర్మ కు దేవాదాయ శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీమతి శైలజ రామయ్యర్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాన్ని అందుకున్నారు. గత 12 సంవత్సరాలుగా అమ్మవారి సేవలకు ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఈ సన్మాన పురస్కారం అందుకోవడం నాకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. సరస్వతి అమ్మవారి కటాక్షంతో పాటు గురువుల అనుగ్రహంతో ఆలయ అధికారులు తోటి అర్చకుల వేద పండితుల కార్యాలయ సిబ్బంది కుటుంబ సభ్యులు గ్రామస్తుల అందరి సహకారంతో ఈ సన్మానాన్ని అందుకున్నట్లు నవీన్ శర్మ తెలిపారు.

## బాసర అమ్మవారికి వెండి వీణ బహూకరణ



**చట్టం, బాసర :** పవిత్ర పుణ్యక్షేత్రం చదువుల తల్లి శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారి ఆలయ క్షేత్రంలో శ్రీ విశ్వయానామ పండుగ శుభ సందర్భంగా నిర్మల్ జిల్లా బాసర శ్రీ జ్ఞాన సరస్వతి అమ్మవారికి దాతలు వెండివీణను బహూకరించారు. నిజామాబాద్ జిల్లాలోని నవ్య భారతి గ్లోబల్ హై స్కూల్ సంస్థ చైర్మన్ క్యాతం శ్రీదేవి సంతోష్ దంపతులు అమ్మవారికి రూ.5 లక్షలతో 4 కేజీల వెండితో తయారు చేయించిన వెండి వీణ ను బహూకరించారు. అమ్మవారికి భక్తులు సమర్పించిన వెండివీణకు ఆలయ అర్చకులు పూజలు చేశారు. బాలకృష్ణ దాతలకు అమ్మవారి తీర్థ ప్రసాదం అందజేసిన అనంతరం వీరికి అమ్మవారి గర్భగుడిలో కుంకుమార్చన ప్రత్యేక పూజలు చేపట్టి వేద పండితులు వేదమంత్రాలు మధ్య అమ్మవారి శేష వస్త్రాలను బహుకరించి లడ్డు తీర్థ ప్రసాదాలను అందజేశారు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా భక్తులు మాట్లాడుతూ అమ్మవారికి మొక్కుల రూపంలో వెండివీణ అందజేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.

## పి ఆర్ టి యు సంఘ ఆధ్వర్యంలో ఉగాది వేడుకలు



**చట్టం, భైంసా :** సంవత్సరం సందర్భంగా ముధోల్ నియోజకవర్గ శాసనసభ్యులు పవర్ రామారావు పటేల్ కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఉపాధ్యాయులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాలలో విద్యాభివృద్ధికి కృషి చేసి ఉత్తమ పౌరులను తీర్చిదిద్దాలని అన్నారు. ఉపాధ్యాయులందరికీ అండగా ఉంటానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గతంలో పాఠశాలలో ఉన్న సమస్యలను సంఘ పక్షాన ప్రాతినిధ్యం చేయగా నియోజకవర్గంలోని 36 పాఠశాలలకు వివిధ పనుల కోసం మొత్తం 50 లక్షల నిధులను మంజూరు చేయించి ఉత్తర్వుల కాపీని అందించారు. ఈ సందర్భంగా సంఘ పక్షాన ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో మిగిలిన పాఠశాలలోని వివిధ పనుల కోసం నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి బి.వి .రమణారావు భైంసా మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు గంగాధర్, కృష్ణ ముధోల్ మండల ప్రధాన కార్యదర్శి అబ్దుల్ అహద్ నాయకులు టి గంగామోహన్, జి పుండలిక్, విశ్వనాథ్ , గోపాల్, వసంతరావు సలీం హైమద్ ఖాన్ కౌసర్ తదితరులు పాల్గొన్నారు.

## చివరి రోజు వరకు ప్రజలు పన్నులు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలి



**చట్టం భీంగల్ :** తెలంగాణ స్టేట్ గవర్నమెంట్ ఇచ్చిన వడ్డీ రాయితీ గడువు నేటితో ముగియనున్నట్లు మున్సిపల్ కమీషనర్ గోపు గంగాధర్ అన్నారు. ఆర్థిక సంవత్సరం చివరికి చేరుకోవడంతో ఆదివారం సైతం ప్రత్యేక పన్ను వసూలు బృందంతో కలిసి ఇంటి పన్ను, వ్యాపార పన్నులను వసూలు చేశారు. ప్రభుత్వం ఇంట్రెస్ట్ పై 90 శాతం రాయితీ ప్రకటించిన నేపథ్యంలో చివరి రోజు వరకు ప్రజలు పన్నులు చెల్లించి సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బకాయి దారులు ప్రభుత్వం కల్పించిన వడ్డీ రాయితీ వెసులుబాటును ఉపయోగించుకుని మున్సిపల్ కు చెల్లించాల్సిన టాక్స్ పే చేయాలని అన్నారు. పన్నులు చెల్లించడం ద్వార పట్టణం అభివృద్ధి చెందడానికి దోహద పడిన వారు అవుతారన్నారు. ఆదివారం అంజుమన్ కమిటీ తో పాటు ఇతర వర్గాల వారినుండి రూ 2లక్షల 50 వేయిల పన్నులు సేకరించారు. ఈ కార్యక్రమంలో పన్ను ప్రత్యేక వసూలు బృందం, మున్సిపల్ సిబ్బంది మేనేజర్ నరేందర్, ఆర్ఐ రాజేశ్వర్, పల్లికొండ శ్రీధర్, సున్నపు ఓంకార్, నవీన్, రాజేశ్వర్, మాణిక్యం, వెంకటేష్, రాజేందర్, భాను, శ్రీనివాస్ రెడ్డి, కిషోర్, రఘు, కాళిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## కాచాపూర్ లో శ్రీ శ్రీ మల్లిఖార్జున స్వామి పట్నాలు

▶ **పాల్గొన్న పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్**



**చట్టం జూలపల్లి:** పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్ , జూలపల్లి మండలంలోని కాచాపూర్ గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మల్లన్న పట్నాల కార్యక్రమం అత్యంత వైభవంగా, కన్నుల పండుగగా, యాదవ సంఘ కుల సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించగా వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు రఘువీర్ సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై, ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలందరూ సుఖ,సంతోషాలతో, ఆయురారోగ్యాలతో, పాడిపంటతో, చల్లగా ఉండాలని ప్రార్థించడం జరిగింది. తదనంతరం వారి ప్రత్యేక ఆహ్వానం మేరకు విచ్చేసిన రఘువీర్ సింగ్ ని కుల సంఘ పెద్దలు మర్యాద పూర్వకంగా శాలువాతో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాచాపూర్ బి ఆర్ ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు నారగోని శంకరయ్య, ఆలయ కమిటీ చైర్మన్ దాడి బాలయ్య, దాడి కొమురయ్య,గండు భగవంతరావు, మారం రాజయ్య, దాడి మురళి, దాడి మల్లేష్, దాడి మనోహర్, దాడి విజయ్, దాడి పెద్ద శ్రీను, దాడి సంతోష్, పుట్ట లచ్చయ్య, మారం కొంరయ్య, దాడి గంగయ్య గారితో పాటు పెద్ద ఎత్తున యాదవ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శంకర దాసమయ్య మేరు సంక్షేమ సంఘములో ఉగాది వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ శంకర దాసమయ్య మేరు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈరోజు ఉగాది పండగ సందర్భంగా శ్రీ జరగిరి శంకర దాసమయ్య మేరు కల దైవానికి పూజ కార్యక్రమం అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు రామగిరి గణేష్, కార్యదర్శి గట్ల శ్రీనివాస్, గౌరవ సలహాదారులు రామగిరి సత్తయ్య, పెద్ది రమేష్, గట్ల నవీన్, గట్ల సత్యనారాయణ, సంఘ శ్రీనివాస్, రామగిరి గంగాధర్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

CHATTAM NEWS
చట్టం
సంపూర్ణ స్వతంత్ర దినపత్రిక

## ఈద్ఉల్ఫితర్, ఉగాది శుభాకాంక్షలు తెలిపిన మజీద్ కమిటీ అధ్యక్షుడు



**చట్టం గాంధారి :** కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలో పవిత్రమైన రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలో ముస్లిం సోదరులు ముగించుకొని ఈద్ఉల్ఫితర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన గాంధారి మజీద్ కమిటీ అధ్యక్షుడు (సదర్) సయ్యద్ ముస్తఫా. మజీద్ కమిటీ అధ్యక్షుడు మాట్లాడుతూ ప్రతి ఒక హిందూ సోదరులకు ఉగాది శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అలాగే ముస్లిం సోదరులకు ఈద్ఉల్ఫితర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎల్లప్పుడు మజీద్ కమిటీ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ కృషి చేస్తానని తెలిపారు.

## ఈద్ఉల్ఫితర్ శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ యువజన నాయకులు షేక్ ఆలీ



**చట్టం, శివ్వంపేట :** ఈద్ఉల్ఫితర్ (పవిత్ర రంజాన్) పర్వదినం సందర్భంగా ముస్లిం సోదర, సోదరీమణులకు షేక్ ఆలీ శుభాకాంక్షలు తెలిపారు.ఈ పవిత్ర మాసం దీక్షలు , ప్రేమ, దయ సౌభ్రాతృత్వ గుణాలను పంచుతుందని పేర్కొన్నారు. గంగా జమునా తెహజీబ్‌కు తెలంగాణ ప్రతీక అని అన్నారు. లౌకికవాదం, మత సామరస్య పరిరక్షణలో తెలంగాణ, దేశానికే ఆదర్శంగా నిలిచిందని పేర్కొన్నారు. అల్లా దయతో రాష్ట్ర ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ప్రార్థిస్తున్నాను అని అన్నారు. రంజాన్ పండగను అధికారికంగా ప్రకటించిన ప్రతి యేటా పేద ముస్లింలకు ఇచ్చిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని గుర్తు చేశారు. ముస్లిం సోదర సోదరీమణులు నెల రోజుల పాటు చేసిన ఉపవాస దిక్ష ఫలించి ఆ అల్లా దయతో రాష్ట్ర ప్రజలందరు బాగుండాలని యువజన కాంగ్రెస్ నాయకులు షేక్ అలీ కోరుకున్నారు.

## రెడ్డి సంఘం ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు



**చట్టం రామగుండం :** గోదావరిఖని రెడ్డి కన్వెన్షన్ హాల్ లో రెడ్డి సంఘం ఆధ్వర్యంలో జరిగిన ఉగాది ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ విచ్చేసారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ఉగాది పండుగ సందర్భంగా రామగుండం నియోజకవర్గ ప్రజలకు, రెడ్డి సంఘం నాయకులకు ప్రతి ఒక్కరికి ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రెడ్డి సంఘ నాయకులు తదితరులు ఉన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనది ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం / పరకాల :** ముస్లిం సోదరులకు రంజాన్ మాసం ఎంతో పవిత్రమైనదని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. ఆదివారం గీసుగొండ మండల కేంద్రంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం సామూహిక నమాజ్ అనంతరం ఉపవాస దీక్ష చేపట్టిన ముస్లింలకు ఫలహారాలు తినిపించి ఉపవాస దీక్ష విడిపించారు. ప్రజలందరికీ అల్లా ఆశీస్సులు మెండుగా ఉండాలని కోరారు.ఇఫ్తార్ విందులలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో ఆచరించే కఠోర ఉపవాసం, దైవ ప్రార్ధనలు ఆధ్మాత్మికతను, జీవిత పరమార్ధాన్ని తెలియజేస్తూ, క్రమశిక్షణను పెంపొందిస్తాయన్నారు.రంజాన్ మాస విశిష్టతను కొనియాడారు. అన్ని మతాలు చెప్పేది ఒక్కటేనని, మనషులంతా సోదర భావంతో ఉండాలన్నారు.రాష్ట్ర ప్రజలు మరియు పరకాల నియోజకవర్గ ప్రజలపై అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరారు.ముస్లిం సోదరులకు ఉపవాసాలు మరియు ప్రార్ధనలు ఇస్లామతంలో చాలా ముఖ్యమైనవని తెలిపారు. ముస్లిం మైనారిటీలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. మత సామరస్యాన్ని కాపాడేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**చట్టం /పరకాల:** పరకాల లోని ఎం ఎస్ రావు ఫంక్షన్ హాల్ లో ఆదివారం ఉగాది పర్వదినాన అరవింద పాఠశాల 20042005 పదవ తరగతి విద్యార్థుల పూర్వ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడిని అందరూ ఆస్వాదించారు. విద్యార్థులు ఒకే చోట కలుసుకొని వారి వారి పూర్వ అనుభవాలను పంచుకున్నారు. ఒకరికొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తుకు చేసుకున్నారు. ఆనాడు ఉపాధ్యాయులతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులను మెమెంటో, శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సాంబమూర్తి, జగన్నాథం, సాంబయ్య, మల్లేశం, నర్సయ్య, మధు, నర్సయ్య, రవీందర్, జియావుల్, సరిత, రుక్మిణి, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ గుండ బ్రహ్మయ్య జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి



**చట్టం /పరకాల :** ఆదివారం సంగెం మండలం గవిచర్ల గ్రామం లోని శ్రీ గుండ బ్రహ్మయ్య జాతరలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆలయంలో కూడా చైర్మన్ ఇనుగాల వెంకట్రాం రెడ్డి తో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ప్రభ బండిని స్వయాన నడుపుతూ, ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రశాంత వాతావరణంలో జాతరను జరుపుకోవాలని కోరారు.అలాగే శ్రీ గుండ బ్రహ్మయ్య ఆశీస్సులు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పై మరియు పరకాల నియోజకవర్గ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.

# కులాంతర వివాహాలను ప్రోత్సహించాలి

- నిరుపేద యువతి - యువకుడి పెళ్లికి సమతా ఫౌండేషన్ చేయూత
- 50 మంది కి పెళ్లి భోజనాలు ఏర్పాట్లు
- నూతన దంపతులు ఆదర్శవంతమైన జీవితం గడపాలి
- సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమత ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్



**చట్టం రామగుండం :** కులాంతర, మతాంతర వివాహాలు చేసుకున్నప్పుడే మనుషుల మధ్య సమానత్వం ఏర్పడుతుందని సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ అన్నారు. పెద్దపల్లి జిల్లా రామగుండం రెండవ డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన నిరుపేద యువకుడు మహేష్(బీసీ) గోదావరిఖని గాంధీనగర్ కు చెందిన నిరుపేద యువతి రత్నకుమారి(ఎస్సీ) ని ప్రేమించి కులాంతర వివాహం చేసుకున్నారు. వారి వివాహానికి సమతా ఫౌండేషన్ చేయూతని అందించింది. వివాహ వేడుకలకు సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు సమతా ఫౌండేషన్ చైర్మన్ మార్షల్ దుర్గం నగేష్ ఐదు వేల రూపాయల ఖర్చుతో 50 మందికి పెళ్ళి భోజనాలు ఏర్పాటు చేశారు. ఇందిరమ్మ కాలనీలో నిర్వహించిన వారి వివాహ రిసెప్షన్ వేడుకలకు దుర్గం నగేష్ తమ ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై నూతన దంపతులకు వివాహ మహోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో, సుఖ సంతోషాలతో పదికాలాలపాటు చల్లగా వర్ధిల్లుతూ ఆదర్శవంతమైన జీవితం గడపాలని ఆశీర్వదించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పూర్తితో పే బ్యాక్ టు ద సొసైటీ నినాదంతో సమతా ఫౌండేషన్ ద్వారా నిరుపేదలకు తమ వంతు సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. నేడు పెళ్లి చేసుకునే యువతి యువకుడు నిరుపేద కుటుంబానికి చెందినవారు కావడంతో పెళ్లి భోజనాలు ఏర్పాటు చేశామని తెలిపారు. భవిష్యత్తులో వారికి అండగా నిలబెడుతూ ప్రభుత్వం ద్వారా ఉపాధి కల్పించే ప్రయత్నం చేస్తామని అన్నారు. ప్రస్తుత సమాజంలో పెళ్లి అనేది ఆడంబరాలతో కూడుకున్న పరిస్థితి ఏర్పడిందని, ఇలాంటి తరుణంలో నిరుపేద కుటుంబాలు తమ బిడ్డలకు పెళ్లి చేయాలంటే చాలా కష్టంతో కూడుకున్నదన్నారు. మరి రోజు పనికి వెళ్తే గాని గడవని కుటుంబాలు బిడ్డలకు పెళ్లి ఎలా చేయగలుగుతారని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యావసరాలు తీర్చుకునేసరికె జీవితం సరిపోతుంది కాబట్టి మానవతావాదులు వారికి చేయూతగా మనలాంటి స్వచ్ఛంద సంస్థలు అండగా నిలబడాలన్నారు. ఎంతోమంది ధనవంతులు గొప్ప గొప్ప వాళ్ళు వారు ఎంతో బిజీగా ఉండి ఇలాంటి కార్యక్రమాల్లో పాలుపంచుకోలేకపోవచ్చు కానీ కూడా ఎంతో కొంత స్వచ్ఛంద సంస్థలకు తమ వంతు సహాయంగా అందిస్తే మరింత ఆసరాగా ఇలాంటి నిరుపేదలకు అండగా నిలిచే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమస్యల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు ముడిమడుగుల మల్లన్న, రామగుండం ప్రెస్ క్లబ్ సభ్యులు లక్ష్మీ నారాయణ, నంబయ్య, సమతా ఫౌండేషన్ సభ్యులు చీమల ఆనంద్, జిమ్మిడి అశోక్, చందనగిరి శివ ప్రసాద్, ఆత్రం హరీష్, గూడూరు లవన్ కుమార్, ఇందిరమ్మ కాలనీ మహిళలు, వధూవరుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ప్రాజోలం కేసులో ముగ్గురి అరెస్ట్.. పరారీలో ఈనాడు విలేకరి



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** నిషేధిత అల్ప్రాజోలం వ్యాపారం చేస్తున్న ముగ్గురు నిందితులను అరెస్టు చేసి రిమాండుకు తరలించినట్లు కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర తెలిపారు. ఈ కేసులో మరో నిందితుడు అయిన ఈనాడు రిపోర్టర్ శ్రీనివాస్ గౌడ్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. కాగా అరెస్ట్ అయిన నిందితుల నుంచి రూ.3.20 లక్షల విలువ చేసే అల్ప్రాజోలం, ఇతర ఎనిమిది రకాల ముడి సరుకులతో పాటు ఆరు మొబైల్ ఫోన్లను స్వాధీనపర్చుకున్నట్లు పేర్కొన్నారు. కాగా ఈ కేసులో ఉన్న మరో నిందితుడు ఈనాడు దినపత్రిక విలేకరి శ్రీనివాస్ గౌడ్ పరారీలో ఉన్నాడు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం.. మద్నూర్‌లోని ఉడతావార్ సురేష్ గౌడ్ ఇంట్లో పోలీసులు సోదాలు చేయగా 110 గ్రాముల అల్ప్రాజోలం లభించింది. దీంతో సురేష్ గౌడ్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా తాను హైదరాబాద్ నాచారంలో గల దినేష్ కుమార్ మొహంతి వద్ద కొనుగోలు చేసినట్టు ఒప్పుకున్నట్లు ఎస్పీ తెలిపారు. సురేష్ గౌడ్‌తో సహా బిచ్కుంద ఎస్సై తన సిబ్బందితో కలిసి హైదరాబాద్‌లోని నాచారం వద్దకు వెళ్లారు. అక్కడ దినేష్‌ను అదుపులోకి తీసుకొని విచారించగా కృష్ణ అనే వ్యక్తి వద్ద కొనుగోలు చేసి ఇతరులకు అమ్ముతానని చెప్పాడు. కృష్ణను అదుపులోకి తీసుకొని విచారించగా అల్ప్రాజోలం పదార్థాన్ని మద్నూర్‌లోని సురేష్ గౌడ్‌తో పాటు శ్రీనివాస్‌గౌడ్(ఈనాడు విలేకరి)కి వివిధ సందర్భాల్లో అమ్మినట్లు తెలిపారు. దీంతో మద్నూర్ పోలీసులు క్రైమ్ నెంబర్ 58/2025 ప్రకారం 8(), 22(), 29 ఎన్డీపీఎస్ కింద కేసు నమోదు చేసి ముగ్గురు నిందితులను ఆదివారం అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు. దర్యాప్తు జరుపుతున్నట్లు తెలిపారు. మరో కీలక నిందితుడు ఈనాడు విలేకరి కోసం గాలింపు చేపట్టామని, త్వరలో పట్టుకుంటామని చెప్పారు.

## శ్రీ సరస్వతి శిశు మందిరంలో ఘనంగా చిన్నారుల గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



**చట్టం కోరుట్ల :** జగిత్యాల జిల్లా కోరుట్ల పట్టణంలోని శ్రీ సరస్వతి శిశు మందిరం పాఠశాలలోని యూకేజి విద్యార్థిని విద్యార్థులకు 1వ తరగతిలోకి ప్రమోషన్ ఇస్తూ నేడు గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమాన్ని శిశు మందిర్ పాఠశాల వారు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాల, జగిత్యాల కెమిస్ట్రీ ఉపన్యాసకులు చౌడరపు నీలి వాసవి పాల్గొని విద్యార్థిని విద్యార్థులకు సర్టిఫికెట్ లు, బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ నేటి సమాజానికి శిశు మందిరాలు ఎంతో అవసరమని, ఈ శిశు మందిరాలలో చదువుతో పాటు ఆట పాటలు, క్రమశిక్షణ సంస్కృతి సంప్రదాయాలు నేర్పిస్తూ పిల్లలను ఉత్తమ దేశ పౌరులుగా, దేశ భక్తులుగా తయారు చేయడం గొప్ప విషయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన ఆట పాటలు, గేయాలు, పద్యాలు, జనరల్ నాలెడ్జ్ కు సంబందించిన విషయాలు అన్నింటిని విచ్చేసిన పిల్లల తల్లిదండ్రులు ముచ్చటగా వీక్షించి తమ ఆనందాన్ని వ్యక్తికరించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో పాఠశాల ప్రబంద కారణి కార్యదర్శి వనపర్తి చంద్రమోహన్ మాట్లాడుతూ ఇది సమాజం కొరకు ఉత్తమ పౌరులను తయారు చేయడానికి పూర్వ విద్యార్థులందరూ కలసి సమిష్టిగా కృషి చేస్తూ పాఠశాలను అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తూ ముందుకు తీసుకుపోవడం జరుగుతుందని దీనిని తల్లిదండ్రులు కూడా తమవంతు సంపూర్ణ సహకారం అందించాలని కోరడం జరిగింది. అలాగే కరస్పాండెంట్ నీలి శ్రీనివాస్ మాట్లాడుతూ పిల్లలకు పాఠశాలలో ఎంతగా విద్యబుద్దులు నేర్పించిన గాని ఇంట్లో కూడా తల్లిదండ్రులు కొంచెం సమయం వెచ్చించి రోజు పిల్లలను కనిపెడుతూ పిల్లలు సక్రమ మార్గంలో వెళ్ళడానికి తమవంతు కృషి చేయాలని కోరడం జరిగింది. ఇంకా ఈ కార్యక్రమంలో సమితి కార్యదర్శి చెట్ పల్లి శంకర్, పిస్క రమేష్, ప్రబంద కారణి సభ్యులు అందె శివ ప్రసాద్, ఎలిమిల్ల మనోజ్ కుమార్, కొత్త సందీప్, పాఠశాల ప్రధానచార్యులు గోపు వెంకటేష్, ఆచార్య బృందం, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## పంచ పరివర్తనతో దేశంలో సమూల మార్పు రావాలి

- రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం జిల్లా కార్యవాహ్ వనముల ఓంకార్ జీ



**చట్టం న్యూస్ మెదక్ ప్రతినిధి :** పంచ పరివర్తనతో దేశంలో సమూల మార్పు రావాలి అని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘం జిల్లా కార్యవాహ్ వనముల ఓంకార్ జీ ప్రబోధించారు. ఆదివారం తూప్రాన్ పట్టణంలో ఉగాది పండుగ సందర్భంగా ఆద్య సర్ సంఘ్ చాలక్ ప్రాణం చేసి డాక్టర్ హెడ్గేవార్ జన్మదినం సందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాజేశ్వర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఓంకార్ జీ మాట్లాడుతూ సమరసత, స్వదేశీ, స్వభాష, పర్యావరణం, నాగరిక శిష్టాచారం, గ్రామ గ్రామాన అర్.ఎస్.ఎస్ శాఖ ల విస్తరణ జరిగి ప్రతి ఇంటినుండి ప్రత్యేక చొరవతో సమూల మార్పు రావాలి అని అన్నారు. హిందూ స్వాభిమానంతో వ్యక్తి నిర్మాణం జరగాలని ఉద్బోధించారు. కార్యక్రమ అనంతరం సీనియర్ జర్నలిస్ట్, లయన్ డాక్టర్ జానకిరామ్ చేసిన సేవలకు గుర్తింపుగా అమెరికా యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ పట్టా పొందిన సందర్భంగా డాక్టర్ జానకిరామ్ ను కుటుంబ ప్రబోధన్ స్వర్గం వెంకట నారాయణ గారు ఘనంగా సన్మానించి సత్కరించారు. అలాగే పోస్ట్ కార్డ్ లేఖల పోటీలో జాతీయ స్థాయిలో అవార్డ్ నగదు పారితోషికం అందుకున్న గీతా స్కూల్ వైస్ ప్రిన్స్ పాల్ రాజేశ్వర్ ను తాటి వెంకటేష్ శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం షడ్రుచులతో మేళవించిన ఉగాది పచ్చడి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఖండ సహ కార్యవాహ్ మామిడి నివేదన్, రామునిగారి అశోక్ కుమార్ గౌడ్, మధుసూదన్ రావు, శివ నర్సింలు, ఐలేని, నర్సోజీ, తాటి విఠల్, రామునిగారి మహేష్ గౌడ్, భూమన్నగారి జానకిరామ్,. శ్రీహరి, మధు, శ్రీనివాస్, పి. రాజన్, పోల శ్రీనివాస్, బాధే వాసుదేవ్, మాలే నగేష్ గుప్త, మాలే కుమార్ గుప్త తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఉగాది పంచాంగ శ్రవణం



**చట్టం కామారెడ్డి ప్రతినిధి :** జిల్లా టీఎన్జీవోస్, టీజీవో సంఘాల ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయములో వేద పండితులు శ్రీ ఆంజనేయ శర్మ ఉగాది పంచాంగ శ్రవణం చేశారు. ఈకార్యక్రమం జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్ నరాల వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. విశ్వావసు నామ సంవత్సరం లో రాష్ట్రం, కామారెడ్డి అభివృద్ధి పథంలో ముందుకెళ్తుందన్నారు. ఒడిదొడుకులు ఉన్న పాలనాపరమైన ముందు చూపుతో సమస్యలు తొలగుతాయన్నారు. కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ విశ్వావసు నామ సంవత్సరం అందరికీ శుభాలను తీసుకురావాలని జిల్లా ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. పండితులు ఆంజనేయ శర్మ మాట్లాడుతూ కలెక్టరేట్ ప్రాంగణంలో కలెక్టర్ ఆశిష్‌సంగ్వాన్ ఆధ్వర్యంలో ఉగాది ఉత్సవాలు జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు.మహిళా పండితులతో పంచాంగా శ్రవణం మొట్టమొదటి సారిగా కామారెడ్డి లో నిర్వహించమన్నారు. అనంతరం ఉగాది పచ్చడి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంప్లాయిస్ జేఏసీ చైర్మన్, నరాల వెంకట్ రెడ్డి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దేవేందర్, సాయి రెడ్డి, టీఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి ఎం నాగరాజు, సహధ్యక్షులు ఎం చక్రధర్, కోశాధికారి ఎం దేవరాజు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్, జాయింట్ సెక్రెటరీ గణేష్, కార్యవర్గ సభ్యులు, ఉద్యోగులు పాల్గొన్నారు

## భార్య కాపురానికి రావడం లేదని భర్త ఆత్మహత్య



**చట్టం మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా మాసాయిపేట మండల కేంద్రంలోని పోతంశెట్టిపల్లి గ్రామానికి చెందిన బండారి వేణుగోపాలు (31) రెండు నెలల క్రితము తన అవసరాల నిమిత్తము తన భార్య పుస్తెలతాడు కుదువ పెట్టి డబ్బులు తెచ్చుకున్నాడు. ఇట్టి విషయములో నెల క్రితము భార్యాభర్తల మధ్య గొడవ జరగగా భార్య తన పుట్టింటికి వెళ్లిపోయినది. తన భార్య కాపురానికి రావడం లేదుఅని మనస్తాపం చెంది తేదీ 29.03.2025 నాడు రాత్రి అందాజా 11 గంటలకు తన బెడ్ రూములో పడుకొని కాగా ఆదివారం ఉదయము ఏడు గంటలు అయిన లేవక పోయేసరికి అతని తల్లి అయినా బండారి సుగుణమ్మ రూము వద్దకు వెళ్లి పిలిచిన డోరు తీయకపోయేసరికి ఆమె భర్త పౌల్ అయ్య డోరు పగలగొట్టి లోపటికి వెళ్లి చూడగా రేకులకు గల కట్టెకు చీరతో ఉరి వేసుకొని వేలాడుతు చనిపోయి ఉన్నాడు. ఈ విషయంలో మృతుని తల్లి అయిన బండారి సుగుణమ్మ ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గంలోని మాసాయిపేట మండల కేంద్రంలో పండుగ రోజు విషాదం పూర్తి వివరా లోకెళ్తే మాసాయిపేట గ్రామానికి చెందిన గౌరగల్ల నర్సింలు వయసు 42 సంవత్సరాలు తండ్రి లచ్చయ్య కులము, ఎస్సీ మాదిగ వృత్తి,కూలి పని, నివాసము మాసాయిపేట గ్రామము తేది 29.03.2025 నాడు మధ్యాహ్నమం ఆందాజ రెండు గంటల సమయంలో బాత్రూములో ప్రమాదవశాత్తు కాలుజారి పడగ, అక్కడే బకెట్లో వాటర్ హీటర్ పెట్టి ఉండగా దానిలో అతని కుడిచేయి పడి కరెంట్ షాక్ తగిలి చనిపోయినాడు అని అతని భార్య గౌరగల సంతోష ఫిర్యాదు మేరకు చేగుంట ఎస్సై చైతన్యకుమార్ రెడ్డి, కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

## జిల్లా ముస్లీం సోదర సోదరీ మనులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు

- జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య



**చట్టం /హనుమకొండ:** రంజాన్ పండుగ సందర్భంగా హనుమకొండ జిల్లా ముస్లీం సోదర సోదరీ మనులకు జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం రంజాన్ పండుగను పురస్కరించుకొని ముస్లీం సహోదరులందరూ తమ కుటుంబ సభ్యులతో ఆనందోత్సాహాలతో రంజాన్ పండుగను జరుపుకోవాలని రంజాన్ పండుగ ప్రతి ఒక్కరి జీవితంలో సుఖసంతోషాలను నింపాలని కలెక్టర్ అభిలాషించారు. నెలరోజుల పాటు కఠోర ఉపవాస దీక్షలు చేపట్టి ముస్లీం సహోదరులందరూ నిష్టతో తమ ఆరాధ్య దైవాన్ని ఆరాదీస్తు ఆధ్యాత్మిక జీవనం కొనసాగిస్తారని ఇది వారి ఉపవాస దీక్షలకు ప్రతీకగా నిలుస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## చలివేంద్రం ప్రారంభించిన ఎస్.ఐ శివానందం




**చట్టం, మెదక్ ప్రతినిధి :** మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణం లోని ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పంపు వద్ద లారీ డ్రైవర్లు ఓనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ఉగాది రోజు ఆదివారం నాడు ఎస్.ఐ శివానందం రిబ్బన్ కట్ చేసి ప్రారంభంచారు. ఈ కార్యాక్రమంలో లారీ డ్రైవర్లు ఓనర్ అసోసియేషన్ సంఘం అధ్యక్షలు రేపల్లి నాగరాజు, లంగారు శ్రీనివాస్ రావు, రాము పంతులు, జంగం కృష్ణలతో పాటు కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

PRINTED, PUBLISHED AND OWNED BY SIRIGADA PRASAD AND PRINTED AT INDUR OFFSET PRINTERS, OPPOSITE CHEER HANUMAN TEMPLE, WEEKLY BAZAR, NIZAMABAD DISTRICT,TELANGANA 503001., AND PUBLISHED AT: H.NO. 3-3-486/2, GAYATHRINAGAR, VARNI ROAD, NIZAMABAD DISTRICT, TELANGANA - 503001.,EDITOR: SIRIGADA PRASAD. RNI.NO. TELTEL/2010/32350. CELL ;9948884497. PRASADSIRIGADA27@GMAIL.COM